# తానా పత్రిక


## Telugu Association of North America

Volume - 22   Issue - 1   August 2013




# TANA
# EXECUTIVE COMMITTEE 2013-15


**Mohan Nannapaneni**
*President*


**Dr. Chowdary Jampala**
*Executive Vice President*


**Satish Vemana**
*Secretary*



**Madhu Tata**
*Treasurer*


**Anjaiah Chowdary Lavu**
*Joint Treasurer*


**Subbarao Kolla**
*Joint Secretary*


**Dr. Naren Kodali**
*Chairman, BOD*


**Jayasekhar Talluri**
*Chairman,*
*TANA Foundation*


**Prasad Thotakura**
*Past President*

తానా పత్రిక
Telugu Association of North America
Volume-22 Issue-1
August 2013

k

దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

k

ప్రధాన సంపాదకులు/*Chief Editor*
డా. చౌదరి జంపాల
**Dr. Chowdary Jampala**
నిర్వాహక సంపాదకులు/*Executive Editor*
నారాయణస్వామి శంకగిరి
**Narayanaswamy Sankagiri**
సహాయ సంపాదకులు/*Associate Editor*
వాసిరెడ్డి నవీన్
**Naveen Vasireddy** (India)



# ఉజ్జ్వల భవిష్యత్తు దిశలో...



తానా సభ్యులకు, శ్రేయోభిలాషులకు నమస్కారం.

డాల్లస్ నగరం తానా కార్యకర్తలు, మే నెల ఆఖరు (మెమోరియల్ డే) వారాంతంలో, ప్రసాద్ తోటకూర, మురళి వెన్నంల సారథ్యంలో 19వ తానా మహసభలను ఘనంగా నిర్వహించారు. పదివేలమంది తెలుగువారు ఒకే ఆవరణలో కన్నులపండుగగా కలిసి ఆనందోత్సాహాలతో ఈ సమావేశంలో పాలు పంచుకోవటం తానాకు ఘనమైన గతమే కాదు ఉజ్జ్వలమైన భవిష్యత్తు కూడా ఉందన్న విశ్వాసాన్ని మరింత పెంచి, ఆ సమావేశంలో బాధ్యతలు స్వీకరించిన కొత్త కార్యవర్గానికి నూతన ఉత్తేజాన్ని కలిగించింది.

ఉత్తర అమెరికాలో ఉన్న తెలుగువారికి అవసరమైన సేవలు అందించటానికి, వారిలో భద్రతాభావం పెంచటానికి, తెలుగు సంతతికి తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసి పరిపుష్టం చేయటానికి, సమైక్యతాభావాన్ని పెంచటానికి కొత్త కార్యవర్గం నడుం కట్టటం ముదావహం. ఈ ప్రయత్నంలో వారు సఫలీకృతులు కావాలని, వారికి ఉత్తర అమెరికాలోని తెలుగువారంతా ఇతోధికంగా సహాయ సహకారాలందిస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.

ఏటేటా తానా కార్యకర్తలు, తానా కార్యవర్గం ఉత్తర అమెరికాలోనూ, ఇతరచోట్ల ఉంటున్న తెలుగువారికోసం, తెలుగుభాష కోసం, తెలుగు సంస్కృతి కోసం, నూతన పథకాలతో ముందుకు వస్తున్నారు. పథకాలు రచించటమే కాదు, వాటి బాధ్యత స్వయంగా తీసుకొని అవి సాకారమై సఫలీకృతమవటానికి అవసరమైన కృషిని అవిశ్రాంతంగా చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అభయహస్తంగా నిలుస్తున్న టీం స్క్వేర్, పేదరికంలో ఉన్న పిల్లలకు బాక్‌పాక్స్, పాఠశాలలకు అవసరమైన సామాగ్రి అందజేయటం, ఇంటర్నెట్‌లో తెలుగు డిక్షనరీలు, అమెరికన్ విశ్వవిద్యాలయాలలో తెలుగు బోధన, కంటి వైద్యశిబిరాలు వంటి పథకాలు కొన్నేళ్ళుగా సాగుతుండటం మీకు తెలుసు.

మరెన్నో కొత్త కార్యక్రమాలు ఇటీవలే ప్రారంభమయ్యాయి. అనాథ శరణాలయాలలో ఉన్న వేయిమంది పిల్లలకు ప్రతి సంవత్సరం నెలరోజులపాటు భోజనానికి అయే ఖర్చు భరించే శాశ్వతనిధిని తానా ఫౌండేషన్ ఈమధ్యే ఏర్పరిచింది. ఈ పథకాన్ని ఇంకా విస్తృతపరిచి సంవత్సరం పొడుగునా వేయిమంది అనాథబాలలకు భోజనవసతి కల్పించే శాశ్వతనిధిని సమకూర్చటానికి కొత్త కార్యవర్గం నడుం కట్టింది. తెలుగు పిల్లలలో శాస్త్రజ్ఞానమే కాక, శాస్త్రీయ పద్ధతుల్లో పరిశోధన చేసే అలవాటును పెంపొందించటానికి రాజేష్ వీరపనేని సారథ్యంలో తానా గ్లోబల్ సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించింది. అమెరికాలోనూ, ఆంధ్రదేశంలోనూ ఉన్న తెలుగు పిల్లలు– ఆధునిక వసతులు ఉన్న విద్యాలయాల్లో చదివేవారే కాక మారుమూల వనరులులేని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఈ పోటీలో ఇతోధిక ఉత్సాహంతో పాల్గొనటం విశేషం. ఫైనల్స్‌కు వచ్చిన ప్రాజెక్టులలో ఒకటి– పాలు త్వరగా తోడుపెట్టటానికి కొత్త మార్గాల అన్వేషణకు సంబంధించింది అని తెలిస్తే, ఈ పథకం పిల్లలలోకి ఎంతగా చొచ్చుకుపోయిందో అర్థం అవుతుంది. తానా నిర్వహిస్తున్న ఇటువంటి కొత్త కార్యక్రమాల గురించి సభ్యులందరికీ సకాలంలో తెలియజేయాల్సిన అవసరం ఉంది.

గత పన్నెండేళ్ళలో నాలుగుసార్లు తెలుగు పిల్లలు నేషనల్ స్పెల్లింగ్ బీ పోటీలలో విజేతలుగా నిలిచారంటే ఆశ్చర్యంగానూ గర్వంగానూ ఉంటుంది. ఈ దేశపు భవిష్యత్తులో మన పిల్లలు ప్రముఖపాత్ర తప్పక వహిస్తారు అన్న నమ్మకం కలుగుతుంది. ఈ ఒక్క పోటీలోనే కాదు, ఇంకా అనేక రంగాలలో తెలుగుబాలలు, యువతీ యువకులు ఉత్సాహంగా చొచ్చుకుపోయి విజయకేతనాలు ఎగురవేస్తున్నారు. మనందరం వీరందరి గురించి తెలుసుకోవటం స్ఫూర్తిదాయకమౌతుంది.

భవిష్యత్తుపై చూపు నిలిపి, గత అనుభవాలను పునాదిగా చేసుకుని, అసంఖ్యాకమైన తానా కార్యకర్తల అండదండలతో కొత్త దారులు తొక్కుతున్న మన తానా కార్యక్రమాలనీ, తెలుగు విజయాలనీ తానా సభ్యులకు నెలనెలా క్రమం తప్పకుండా తెలపటం, సభ్యుల అభిప్రాయాలకు వేదికనివ్వటం, భాష, సంస్కృతులలో కొత్త విశేషాలని పరిచయం చేయటం, పాఠకులకు ఆసక్తికరంగా నవరసభరితంగా పత్రికను రూపొందించటం, సులభంగా సకాలంలో సభ్యులకు చేరేట్లుగా తానాపత్రికను ఇంటర్నెట్‌లో ఈ-బుక్ పద్ధతిలో అందించటం మా సంపాదకవర్గం ధ్యేయం.

తానా నూతన కార్యవర్గానికి, సంపాదకవర్గానికి మీ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని నమ్ముతూ,

కృతజ్ఞతాభినందనలతో...

**జంపాల చౌదరి**
ప్రధాన సంపాదకులు

*Editors info*
**Narayanaswamy Sankagiri**
1872 Squirrel Valley Drive
Bloomfield Hills MI 48304
Phone: (248) 495 7629
Email: editor@tana.org

The opinions expressed inside belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

# TANA EXECUTIVE COMMITTEE REGIONAL REPRESENTATIVES 2013-15



**Anil Lingamaneni**
*Canada*



**Vijay Gudiseva**
*Capitol*



**Prasad Kolli**
*Great Plains*



**Ravi Potluri**
*Mid-Atlantic*



**Rajani Akurati**
*Midwest*



**Rao Yalamanchili**
*New England*



**Jogeswararao Peddiboyina**
*North*



**Mahidhar Reddy**
*Northwest*



**Sekhar Kolla**
*Rocky Mountains*



**Goutham Kumar Gurram**
*Southeast*



**Dr. Rajesh Adusumilli**
*Southwest*



**Bhakta Bhalla**
*West*

*President*
**Mohan Nannapaneni**
(508) 612-6676; president@tana.org

*Executive Vice President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809; evp@tana.org

*Secretary*
**Satish Vemana**
(703) 731-8367; secretary@tana.org

*Treasurer*
**Madhu Tata**
(678) 755-6227; treasurer@tana.org

*Joint Secretary*
**Subbarao Kolla**
(703)728-1573

*Joint Treasurer*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709

*Chairperson, Board of Directors*
**Dr. Naren Kodali**
(703) 371-5029

*Chairperson, Foundation*
**Jay Talluri**
(631) 523-1999

*Immediate Past President*
**Prasad Thotakura**
(817) 300-4747

*Regional Representatives*
**Anil Lingamaneni** - Canada
(647) 709-9999

**Vijay Gudiseva** - Capitol
(703) 400-5047

**Prasad Kolli** - Great Plains
402-201-2276

**Ravi Potluri** - Mid-Atlantic
(267) 252-2496

**Rajani Akurati** - Midwest
(630) 674-4633

**Rao Yalamanchili** - New England
(203) 815-7627

**Jogeswararao Peddiboyina** - North
(248) 946-1520

**Mahidhar Reddy** - Northwest
(425) 802-0219

**Sekhar Kolla** - Rocky Mountains
(480) 252-0210

**Goutham Kumar Gurram** - Southeast
(404) 916-9899

**Dr. Rajesh Adusumilli** - Southwest
(732) 406-6980

**Bhakta Balla** - West
(408) 431-7849


# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

**(A 501(c)(3) Certified Nonprofit Organization, Established in 1977**

***Our Mission***

**"To identify and address social, cultural and educational NEEDS of North America Telugu Community in particular and Telugu people in general"**

**Web: www.tana.org email: info@tana.org**



## మోహన్ నన్నపనేని

అధ్యక్షుడు, తానా

గత 37 సంవత్సరాలుగా తన వ్యవస్థాపక లక్ష్యాలను మరువకుండా, దినదిన ప్రవర్ధమానం చెందుతూ ఇటు ఉత్తర అమెరికాలోనూ అటు మాతృదేశంలోనూ నిరంతర సేవలు అందించటం ద్వారా తానా మన తెలుగువారికి చేరువకావటమే కాకుండా సాటి భారతీయ సంఘాలకు ఆదర్శంగా అగ్రభాగాన నిలచింది. మన తెలుగుభాష, సంప్రదాయాలను పెంపొందించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూనే, మరోవైపు ఉత్తర అమెరికాలో తెలుగువారికి ఎటువంటి అనుకోని ఆపద ఎదురైనా కొండంత అండగా నిలిచి, ఆదుకోవటానికి ఆత్మీయంగా చేయూతనందిస్తున్న ఏకైక సంస్థగా తానా పలువురి ప్రశంసలు అందుకొంటోంది.

ఈ సుదీర్ఘ ప్రయాణంలో మన తానాకు నిరంతరంగా సహాయ సహకారాలు అందిస్తున్న సభ్యులకు, దాతలకు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు. మన తెలుగువారినందరినీ ఒక వేదికపైకి తీసుకు రావాలనే ఒక మహోన్నత ఆశయంతో తానాను స్థాపించిన వ్యవస్థాపకులకు, ఈనాడు వేలాదిమంది సభ్యులతో ప్రపంచంలో అతి పెద్ద తెలుగు సంస్థగా తానా ఎదగటానికి అహర్నిశలు కృషి చేసిన మునుపటి నాయకత్వానికి అభివందనాలు.

ఇటీవల దిగ్విజయంగా జరిగిన తానా మహాసభలలో బాధ్యతలు చేపట్టిన కొత్త కార్యవర్గం మన తెలుగువారికి వినూత్న కార్యక్రమాల ద్వారా సేవలు అందించటానికి సిద్ధమయ్యింది. యువరక్తంతో నిండిన, చురుకైన మా కొత్త కార్యవర్గం మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఉత్సాహంగా మీముందుకి వస్తూంది. రానున్న రెండు సంవత్సరాలలో తానా ఆశయాలను, లక్ష్యాలను మరువకుండా, సాటి సేవాసంస్థలను కలుపుకుంటూ మీరు నాకు అందించిన బాధ్యతను అందరూ మెచ్చేలా, తానాకు పేరు తెచ్చేలా సమర్ధవంతంగా నిర్వహించటానికి ప్రయత్నిస్తాను. మా ఈ ప్రయత్నానికి మెరుగుదిద్దే ఎటువంటి సూచనలు మీరు అందించినా సాదరంగా స్వీకరిస్తాము.

తానా సంస్థను మరింత అభివృద్ధి పరచటానికి, మన తెలుగువారిని ఒక వసుధైక కుటుంబంగా నిలపటానికి మీ సహకారాన్ని ఆశిస్తూ...

మోహన్..



# తానా పత్రిక

## ఈ సంచికలో...


| | | | |
|---|---|---|---|
| TANA Executive Committee | | ... | 2 |
| సంపాదకీయం | | ... | 3 |
| TANA Executive Committee - Regional Representatives 2013-15 | | ... | 4 |
| తానా అధ్యక్షుడు మోహన్ నన్నపనేని సందేశం | | ... | 5 |
| TANA Board of Directors | | ... | 7 |
| BOD Chairman Message | | ... | 8 |
| TANA Foundation 2013-15 | | ... | 9 |
| TANA Foundatio Chairman Message | | ... | 11 |
| TANA Foundation Activities in Andhra Pradesh | | ... | 12 |
| 19 తానా మహాసభల విశేషాలు, దృశ్యమాలిక | | ... | 16 |
| TANA Emergency Assistance Management TEAM (TEAM Square) | | ... | 24 |
| కథ – వికసించిన పువ్వు | జ్యోతిర్మయి కొత్త | ... | 26 |
| మన వారసత్వ సంపదను కాపాడుకొందాం | ఈమని శివనాగిరెడ్డి | ... | 29 |
| స్పెల్లింగ్ బీ విజేత అరవింద్ మహంకాళి | | ... | 30 |
| తానా గ్లోబల్ సైన్స్ ఫెయిర్ 2013 | | ... | 32 |
| పుస్తక సమీక్ష – కథ నేపథ్యం | | ... | 34 |
| కవిత – వేసవి జ్ఞాపకం | డా॥ వైదేహి శశిధర్ | ... | 35 |
| అమెరికాలో అతి పెద్ద బుద్ధ విగ్రహం | డా॥ రాయదుర్గం విజయలక్ష్మి | ... | 36 |

# TANA
# BOARD OF DIRECTORS 2013-15



**Dr. Naren Kodali**
*Chairman*



**Dr. Hema Prasad Yadla**
*Director*



**Jayaram Komati**
*Director*



**Brahmaji Valeveti**
*Director*



**Ram Yalamanchili**
*Director*



**Sagar Malisetty**
*Director*



**Dr. Naren Kodali**
*Chairman*
*TANA Board of Directors*

*Dear TANA Members, Volunteers, Donors and Well-wishers:*

*It is an extreme honor to serve as the Chairman of the Board of Directors (BOD) of the largest and the oldest democratic ethnic national Telugu Organization in the United States. While the ability to serve is a choice and is fundamentally grounded in an individual personality, the opportunity to serve is a direct outcome of the faith of members and comes with enormous responsibility and accountability. I would like to thank the members, volunteers, donors and well-wishers of TANA for enabling me to work with other elected officers committed to the exhaustive mission of serving the social, cultural and educational needs of the Telugu people in North America.*

*While the Executive Committee performs the day to day operations and the Foundation is clearly dedicated to providing direct on the ground hands-on service, the BOD operates in the background with very limited visibility and is engaged in long-term planning that does not deviate from the core mission while ensuring the availability of resources and finances to bring the ideas and concepts to fruition. In my opinion, the stated mission is best served when long term planning is complemented with meticulous execution with coordinated brain storming and team-work from the rank and file members of the organization. This process would entail the facilitation of a platform to conceptualize and shape the idea into an actionable task through effective discussion with the leadership and volunteers, and enabling financial support through solicitation from generous donors. The BOD is also the custodian of funds, the enforcer of the bylaws and the highest body in charge of resolving any internal and external issues that are likely to cause hindrance to the normal operation of the organization. In addition to the above, I would like to inform the membership that BOD also has the following specific objectives for the 2013-2015 term:*

- *To protect and maintain visible accountability and properly invest the perpetual funds raised through the hard work of the preceding teams to ensure maximum return.*
- *To promote productive interaction between the three bodies (EC, Foundation and BOD) and ensure the compliance to current bylaws and revise them if necessary for the betterment of the organization.*

*Once again, I would like to thank all the members of TANA for their valuable and consistent cooperation as we try to implement new ideas while ascertaining that all the legacy programs introduced by the older generations are supported with the right operational logistics.*

# TANA FOUNDATION 2013-15



**Jayasekhar Talluri**
*Chairman*



**Srinivasa Gogineni**
*Secretary*



**Manjulata Kanneganti**
*Treasurer*



**Dr. Prasad Nalluri**
*Joint Treasurer*




**Dilip Kuchipudi**
*Foundation Trustee*



**Mohan Nannapaneni**
*Ex-Officio, President*



**Harish Koya**
*Foundation Trustee*



**Dr. Ganga Chowdary**
*Foundation Trustee*

# TANA FOUNDATION 2013-15



**Vasudeva Reddy Chinna**
*Foundation Trustee*



**Sreenivas Jarugula**
*Foundation Trustee*



**Purna Veerapaneni**
*Foundation Trustee*



**Niranjan Srungavarapu**
*Foundation Trustee*



**Hema C Kanuru**
*Foundation Trustee*


## PROJECT COORDINATORS



**Dilip Kuchipudi**
*Operation Envision*



**Dr. Lokeshwar Rao Edara**
*TANA Foundation, India*



**Dr. Prasad Kakarala**
*Scholarships*



**Dr. Ganga Chowdary**
*Centre for Social Service*



**Jayasekhar Talluri**
*Chairman,*
*TANA Foundation*

*"If you can't feed hundred people, feed at least one" - This always keeps me going with the TANA Foundation projects. We are all fortunate and blessed to have a decent life. I strongly believe it is not only because of our hard work but also because of the family support we all enjoy. There are so many families who cannot support the education of their own children and there are many children who do not have any family. I think God has given us a great opportunity to make a positive difference in the lives of some young children who are desperate for help to survive in this world.*

*I am excited to share with you the latest project of TANA Foundation, launched at the recent TANA Conference. The Foundation intends to feed at least 1,000 orphans in Andhra Pradesh for 365 days every year. Earlier, under the leadership of Dilip Kuchipudi, Foundation Trustees of the previous term were able to raise funds to feed 1,000 children for one month every year. Now, the Foundation is seeking to expand this to everyday of the year. Our new website www.tanafoundation.org gives more information about this noble cause and other projects of the Foundation. As mentioned earlier, we don't have to feed all 1000 kids by ourselves. Every one of us can support at least one or more kids. Supporting one orphan child takes only 20 dollars per month and a donation of $3,000 provides enough interest income to feed one orphan child through the year, every year. You can celebrate special occasions in your life like your child's birthday or graduation day or any other special occasion by sponsoring this noble cause. Please involve your kids in this project by joining them as volunteers of TANA Foundation. It will help them to grow up as complete persons with compassion for the fellow being and a social outlook.*

*Another interesting project of the Foundation is Operation Envision. It gives us a platform to help the people to get their vision back just for $12. You can sponsor an eye camp in your village or any other place with only $600, which will transform the lives of 50 people through cataract surgeries. TANA Foundation has conducted more than 500 eye camps and 35,000 eye surgeries in collaboration with different eye hospitals and with the help of many donors. Other great projects supported by TANA Foundation include Cancer Screening Camps with the help of Basava Tarakam Cancer Hospitals, Cleft Lip Repair Project with the help of GCCAS Cleft Centre, Visakhapatnam, Scholarships for economically backward students. Please visit our website for more information.*

*TANA and TANA Foundation spent more than 36 million dollars so far in Andhra Pradesh for different charitable projects. TANA Foundation is a near zero overhead organization. Every penny you donate will go straight to the charitable projects.*

*I am grateful for the vision of Dr. Guttikonda Ravindranath and many other great founders that created and nurtured this noble platform of TANA Foundation. I also admire the dedication of Dr. Prasad Choudary,.Dr. Ganga Choudary, Dilip Kuchipudi, Dr. Lokesh Edara and so many other volunteers who helped start and support different projects .*

*Giving is the greatest addiction. Once you start enjoying it, nothing can come close to it. I hope you too will get that pleasure and support the projects of our TANA Foundation.*

TO SHARE,
TO CARE,
AND TO SERVE
THE NEEDY

# TANA FOUNDATION
## Activities in Andhra Pradesh

**TANA** Foundation has been the top US based organization doing charitable activities in Andhra Pradesh. For more than a decade, the Foundation has been consistently implementing projects costing more than a million dollars per year.

In addition to the many donor sponsored projects, the Foundation directly sponsors many projects on its own. We would like to share some information about these projects with you.

### *ORPHANAGES*

We have identified many orphanages which are being run very efficiently but are not able to provide everything they want to due to paucity of funds. We would like to support as many orphanages as possible and as an initial stage we want to include at least 10 orphanages which cater to at least 1000 children. We started an endowment of one crore rupees, which will feed these 1000 children for at least one month every year. We now want to expand this to be able to feed at least thousand children everyday of the year. Apart from this, we would like to raise money to help the physically handicapped children to be more mobile and productive.

Donors can celebrate their special days (birthdays, anniversaries etc.) with the children of these orphanages. For about $100 a donor will be able to feed all the children in the orphanage for one day. A $3,000 donation will





help raise an interest income that can help feed a child everyday, every year.

## SCHOLARSHIPS

We see many deserving students who are intelligent but not able to continue their higher studies. Some have government subsidies but not enough to cover all the expenses while some don't get the subsidies at all. We propose to give scholarships to these students to fully utilize their potential and become productive citizens of the country. Each scholarship would be about $250 per student per year. Each recipient of this scholarship will be assigned to a donor for monitoring their progress.



## EYE CAMPS

Operation Envision has been one of the most successful projects of TANA Foundation. We have helped sponsor more than 500 eye camps in various parts of Andhra Pradesh and more than 35,000 people are living a better productive life due to these camps. This project probably gives instant results to the donation given by a donor by transforming many lives through a cataract surgery. An eye camp can be sponsored with an initial donation of $600 which would transform lives of at least 50 people. Give the gift of eye sight and enjoy the thrill of doing so!



## CANCER SCREENING CAMPS

We have now started to sponsor cancer camps with the help of Basava Tharakam Cancer Hospital in Hyderabad. For about $2,000, a cancer camp can be conducted in the sponsor's chosen village/city. Sponsor will have to arrange for the publicity, the place where the camp can be conducted and some accommodation to the visiting team.

In the two camps conducted so far, 20 women were diagnosed with breast cancer and referred for treatment. If not for these camps, these women probably would not have survived.

Due to the increase in cancer affected patients, it is a worthwhile service a sponsor can provide to their village. You can sponsor these camps by yourself or partner with other individuals in or nearby where the camp has to be conducted.

## CLEFT LIP REPAIR

For $300, you can change the face of a child forever and put a beautiful smile.

Cleft lip and unusual growth in the mouth and throat severely effect children with these deformities.

Moreover, these are often seen in remote areas among poor people, probably due to nutritional deficiencies. For about $300, this deformity can be removed and enable a child to live a normal healthy life. This project has been just taken up and 10 surgeries have been sponsored till date. It takes the hospital crew a lot






of effort to convince the parents of these affected children to come to the hospital for a free surgery as they are scared of the costs and after effects of the surgery.

## LIBRARIES

TANA Foundation with the help of BREAD Society has been establishing libraries in Government schools.

For about $500, a library can be established which is administered by a teacher of the school. There has been a 75% success rate of utilization of these libraries. BREAD Society regularly inspects these libraries and is starting to give prizes for students who use the libraries and submit write ups on the books they read. This is one project that everyone should consider sponsoring for their alma mater.

## FUNERAL SHELTERS

We see funeral homes and cemeteries in this part of the world as a serene environment in which sending off a loved one in a most respectful manner is considered very important. Unfortunately, in many parts of our state in India, the cemeteries and graveyards appear to be used for every purpose other than for cremation. As a result, it becomes a necessity to clean the trash before a cremation can be done. If it rains, then it becomes difficult to do that also.

Building a funeral shelter to help in this process with basic amenities costs about $5,000. This must be considered by everyone for their






village. TANA Foundation can guide you in the process and this would be a donor sponsored project.



## DONOR SPONSORED PROJECTS

### *Scholarships, Community Centers Helping Schools etc as:*

There are about half a dozen non-profit organizations established in various parts of Andhra Pradesh who are giving scholarships to the less privileged children and these organizations are able to do what they are doing best due to generosity of donors here.

Three Community Centers are currently being built by three donors. One of them, in Nizamabad, will be having a state of the art sports facility as well. One of these is being built to fulfill the dream of a donor's father and another in memory of a donor's husband. It is amazing to see these donors doing so much for the benefit of the citizens of their towns.

Generous donors are sending funds for the benefit of schools in their villages.

Overall, TANA Foundation has been doing projects worth more than one million dollars per year in our beloved state of Andhra Pradesh. Volunteers of TANA Foundation are proud and happy at this achievement.

*TANA Foundation is looking for more volunteers to get involved and help the less fortunate. For more information on Foundation activities or if you wish to volunteer please send an email to foundation-chair@tana.org. Donations can be made to the Foundation by visiting https://www.tana.org/foundation/donate*

**We make a living by what we get, we make a life by what we give**

**Board of Trustees of TANA Foundation**

# 19వ తానా మహాసభల విశేషాలు, దృశ్యమాలిక





తానా 19వ మహాసభలు డాల్లస్ మహానగరంలో దిగ్విజయంగా జరిగాయి. రెండేళ్ళకోసారి జరిపే ఈ మహాసభలను అమెరికాలో మెమోరియల్ డే శలవు దినాలను పురస్కరించుకుని ఈ సంవత్సరం మేనెల **24** నించీ **26** వరకూ డాల్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో అతి వైభవంగా జరిపారు. తానా కార్యవర్గ నాయకత్వమే కాక మూడు వందలమందికి పైగా స్వచ్ఛంద సేవకులతో కూడిన కార్యవర్గ బృందం కొన్ని నెలలపాటు శ్రమించి ఈ సభలను విజయవంతంగా నిర్వహించింది. దేశ విదేశాల నించి ఎందరో విశిష్ట అతిథులు తానా ఆహ్వానంపై ఈ సభలలో పాలుపంచుకోగా ఉత్తర అమెరికావాసులు సుమారు పదివేలమంది ఈ సభలకి హాజరయ్యారు.













అమెరికాకి భారత రాయబారి నిరుపమరావు, కేంద్ర పర్యాటకశాఖా మంత్రి చిరంజీవి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తదితరులు ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. రాష్ట్ర మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గంటా శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, అధికార భాషా సంఘం అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్, కెనడాలో భారత సాంస్కృతిక రాయబారి యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, నరసరావుపేట ఎంపీ మోదుగుల వేణు గోపాలరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి మన్నవ సుబ్బారావు, చలనచిత్ర ప్రముఖులు జేసుదాస్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, మురళీమోహన్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, జయసుధ, పరుచూరి గోపాలకృష్ణ, శ్రీను వైట్ల, ఛార్మి ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు తరలివచ్చారు.




శుక్రవారం సాయంత్రం ప్రత్యేక విందు కార్యక్రమంతో ఉత్సవాలు మొదలయ్యాయి. తానా మహాసభల సమన్వయకర్త వెన్నం మురళీ అతిథులకు స్వాగతం పలికారు. తానా అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ తానా మహాసభల లక్ష్యాలను వెల్లడించారు. ఆహ్వాన సందేశాల తరువాత రాయబారి నిరుపమారావు మాట్లాడుతూ అమెరికాలో నివసిస్తున్న తెలుగువారు వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోనే 18 మంది ప్రతిభావంతులకు మంత్రి చిరంజీవి, జస్టిస్ చలమేశ్వర్‌గార్లు అవార్డులను అందించారు. స్థానిక బాలబాలికలు సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను అందుకున్నారు.



సభాస్థలిలో అలంకరణకి కేంద్రబిందువుగా బంగారు రంగులో రూపొందించిన తెలుగుతల్లి విగ్రహం అతిథులను ఆకట్టుకుంది. ప్రాంగణమంతా తెలుగు నేలను, సాంప్రదాయాలను, కళలను ప్రతిఫలించే అనేక ఛాయాచిత్రాలతో అలంకరించారు.







శనివారం నాడు జరిగిన ప్రారంభోత్సవ సభలకు జస్టిస్ చలమేశ్వర్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అచ్చ తెనుగు పంచకట్టులో హాజరవగా, నిర్వాహకులు కూడా సాంప్రదాయకమైన వేషధారణతో వారిని ఆహ్వానించారు. తెలుగు భాష, సంస్కృతుల ఔన్నత్యాన్ని శ్లాఘిస్తూ ప్రముఖ కవి శ్రీ జొన్నవిత్తుల మహాసభల కోసం ప్రత్యేకంగా రచించిన ఆరంభ గీతాన్ని, ఆరంభ ఆహ్వాన నృత్యాన్ని ప్రముఖ కూచిపూడి గురువులు శ్రీలత సూరి, పద్మ సొంఠి, హేమ మాలిని, కళ్యాణి ఆవుల సంయుక్తంగా నిర్వహించి, పులువురి మన్ననలను పొందారు. జస్టిస్ చలమేశ్వర్ తన కీలకోపన్యాసంలో అమెరికా ఆంధ్రులేకాక ప్రపంచ దేశాలలో నివాసమున్న ప్రవాసాంధ్రులు ఇటీవల సేవా కార్యక్రమాల్లో ఆసక్తి చూపుతున్నారనీ, సమాజ అభివృద్ధికి కూడా వీరు ముందుకు రావాలని అన్నారు.

సాహిత్యవేదిక మీద ఆసక్తికరమైన, వినోదపరమైన కార్యక్రమాలు పండిత పామరులను రంజింపజేశాయి. ప్రఖ్యాత సినీకవులు జొన్నవిత్తుల, రామజోగయ్య శాస్త్రి, అనంత్ శ్రీరామ్, వడ్డేపల్లి కృష్ణ పాల్గొన్న సినీగేయ వైజయంతి కార్యక్రమాన్ని మద్దుకూరి చంద్రహాస్ నిర్వహించారు. పాటల సంరంభానికి తోడు గాయకులు కూడా అయిన రామజోగయ్య, అనంత శ్రీరామ్ వారి పాటలకు ఆకునూరి శారద, రామాచారిగార్లతో గళం కలపడం మరింత చక్కని అనుభూతిని కలిగించగా, హాలు పూర్తిగా నిండిపోగా, ప్రేక్షకులు పెద్ద పెట్టున హర్షధ్వానాలతో అనేకమార్లు తమ అనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వచనరచనా వైదుష్యంపై వేదికని కాజ సురేష్ నిర్వహించగా, ప్రముఖ కథకులు శ్రీరమణ, నవలారచయిత సూర్య దేవర రామమోహనరావు, సాహిత్యవేత్త అక్కిరాజు రమాపతిరావు, రచయిత్రి వాసా ప్రభావతి, కథాసాహితి సంపాదకులు వాసిరెడ్డి నవీన్ పాల్గొన్నారు.







శ్రీరమణ తమకు అతి ప్రీతిపాత్రమైన కథ 'బంగారు మురుగు' గురించి వివరిస్తూ ఆ కథలోని విశేషాలను, నేపథ్యాన్ని తెలియపరిచారు. రామమోహనరావు తాము రాసిన అసంఖ్యాకమైన నవలలను గురించి ప్రస్తావిచారు. వాసిరెడ్డి నవీన్ తమ కథాసంకలన ప్రక్రియ తెలియపరిచారు. అక్కిరాజు రమాపతిరావు విమర్శనా గ్రంథాలలోని విశేషాలను విశదీకరించారు.

ఈటీవీ వారి ఆధ్వర్యంలో, బాలు నిర్వహణలో శనివారం నాడు ప్రధాన వేడుకగా జరిగింది 'పాడుతా తీయగా' సంగీత కార్యక్రమం. తొలిసారిగా అమెరికాలో ఈ కార్యక్రమం తానా మహా సభల్లో జరగడం సంతోషించదగ్గ విషయమని కార్యక్రమాన్ని ప్రారంభించిన చిరంజీవి చెప్పారు. ఈ సందర్భంగా భారత చలనచిత్ర శతాబ్ది ఉత్సవ బంగారు నాణేన్ని, మరి కొన్ని సీడీలను చిరంజీవి ఆవిష్కరించారు. మరికొందరు సినీ ప్రముఖులు శ్రీను వైట్ల, ఛార్మి, తనికెళ్ళ భరణి, పరుచూరి గోపాలకృష్ణ, శివాజీరాజా, హేమ, బెనర్జీ, గుండు హనుమంతరావు, తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర అమెరికా నలుమూలల నించీ ఎంతో ఉత్సాహంతో వచ్చి పాటల పోటీలో పాల్గొన్న యువతీ యువకులతో పాటు గతంలో తానా సౌజన్యంతో నిర్వహించిన పాడుతా తీయగా పోటీల్లో ఫైనలిస్టులు నలుగురు ఈ కార్య క్రమంలో పాల్గొని తమ గానమాధుర్యంతో శ్రోతలను అలరించారు.






ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా 25 మే, శనివారం ఉదయం అన్నవరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. ఆదివారం నాడు తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో శ్రీనివాస కళ్యాణం నిర్వ







హించారు. అమెరికన్ కాంగ్రెస్ ఉమన్, హిందూ మతం స్వీకరించిన తులసీ గబ్బార్డ్ కూడా ఈ వేడుకలో పాల్గొనడం విశేషం. సభలకు హాజరైన అనేక కుటుంబాలు ఈ రెండు కార్యక్రమాలలోనూ పాల్గొని ఆనందించారు. ఆధ్యాత్మిక వేదికపై స్వామి పరిపూర్ణానంద ప్రసంగిస్తూ అనేక ఆధ్యాత్మిక ధర్మసూక్ష్మాలను విశ్లేషించారు. తిరుమల పై అద్భుతమైన ఛాయాచిత్రాలతో రవీందర్ రెడ్డి ప్రచురించిన పుస్తకాన్ని తులసీ గబ్బార్డ్ ఆవిష్కరించారు. వివిధ మెడికల్, ఇంజనీరింగ్, ఇతర కాలేజీల పూర్వ విద్యార్థి సమ్మేళనాలు కూడా జరిగాయి.

ఆదివారం ప్రధాన వేదిక మీద జరిగిన సభలో ప్రముఖ నటులు, నిర్మాత మోహన్ బాబు, నటి జయసుధ, ఇంకా బ్రహ్మానందం ప్రభృతులు పాల్గొన్నారు. కులమతాలతో సంబంధం లేకుండా ప్రవాసాంధ్రులకు తానా చేస్తున్న సేవాకార్యక్రమాల్ని శ్రీ మోహన్‌బాబు కొనియాడారు. జయసుధ మాట్లాడుతూ తాను మళ్ళీ తానా సభలకి వచ్చేసరికి కార్యవర్గ బృందంలో మహిళల సంఖ్య పెరగాలనే ఆశ వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రులలో ఉన్న భాషాభిమానం, సంస్కృతిపై ఆదరణ చూస్తుంటే తనకు ఆనందాశ్చర్యాలు కలుగుతున్నాయని బ్రహ్మానందం అన్నారు. ఈ వేదికపై బ్రహ్మానందాన్ని గౌరవ అవార్డుతో సత్కరించారు.



అమెరికా తెలుగువారిలో నృత్య కౌశలాన్ని, ప్రతిభని వెతికి తీయటం కోసం తానా ప్రారంభించిన ధీమ్‌తానా నాట్య పోటీల కార్యక్రమం ఈ సభలలో రెండోసారి దిగ్విజయంగా జరిగింది. ఉత్తర అమెరికా లోని పలు ముఖ్య నగరాలలో స్థానిక పోటీలను నిర్వహించి అక్కడి విజేతలను మహాసభలకి ఆహ్వానించారు. దీనికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక మీద ఈ పోటీలు అమిత ఆసక్తికరంగా జరిగి, చాలామంది ప్రేక్షకులను ఆకర్షించాయి. నాట్యబృందాలన్నీ వినూత్నమైన వస్త్రధారణతో, శాస్త్రీయ, జానపద, సినీగేయాలకు అద్భుతమైన నృత్యాలను ప్రదర్శించారు. వివిధ వయసు గ్రూపులలోనూ, మూడు నాట్యరీతులలోనూ మొదటి రెండు స్థానాలకీ బహుమతులు అందజేశారు.

ప్రస్తుత అధ్యక్షులు తోటకూర ప్రసాద్ వద్ద నుంచి రాబోవు రెండు సంవత్సరాలకూ తానా అధ్యక్షునిగా నన్నపనేని మోహన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. సేవ, సంస్కృతి,









సమైక్యత, సాంప్రదాయమే తానా ప్రధాన ఉద్దేశాలనీ, వాటిని నిలబెట్టే కృషిలో అందరినీ కలుపుకుని వెళ్తాననీ మోహన్ చెప్పారు.

ఆదివారం సాయంత్రం జరిగిన జేసుదాస్ గాత్రకచేరీ ఆహూతులందరినీ మంత్ర ముగ్ధుల్ని చేసింది. శాస్త్రీయ సంగీతకృతులతో పాటు ఆయన పాటలుగా ప్రసిద్ధికెక్కిన కొన్ని సినీ గీతాలను కూడ ఆలపించి జేసుదాస్ ప్రేక్షక శ్రోతలను ఆకట్టుకున్నారు. అటుపైన జరిగిన సినీనటుల నాటిక, పిల్లల మాయాబజార్ వంటి కార్యక్రమాలు కూడా ప్రేక్షకులను అలరించాయి.

### పాటల పందిరి

అన్నమాచార్య 605 జయంతి సందర్భంగా 'పదకవితా పితామహునికి పడమటి నీరాజనం' కార్యక్రమంలో దాదాపు 150 మంది గాయనీ గాయకులు పాల్గొని అన్నమయ్య పదాలను ఆలపించారు. మీనాక్షి అనిపిండి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి సంగీత విద్వాంసులైన శ్రీ పారుపల్లి రంగనాథ్, శ్రీమతి ద్విభాష్యం కల్యాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

మహాసభల సందర్భంగా, గీతా(నా)ంజలి పేరుతో తెలుగుభాష వస్తువుగా గేయ రచన పోటీలు నిర్వహించారు. చక్కని చిక్కని కవిత్వం, క్రొత్తదనం, శిల్పం, గాన సౌలభ్యం కొలమానాలుగా జరిగిన పోటీలో అందరు న్యాయనిర్ణేతలను మెప్పించి ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న పాట భైరవభట్ల కామేశ్వరరావు రచించిన 'తెలుగంటే ఎందుకో తీయని పులకింత'. దండెబోయిన పార్వతీదేవి రచన 'అందమైన నా తెలుగు' రెండవ బహుమతి, జెజ్జాల కృష్ణమోహనరావు రచన 'తెలుగులో పాడుతా తీయగా' మూడవ బహుమతి గెల్చుకున్నాయి.

### మహిళా చైతన్యం

స్త్రీ తనని తాను అభివృద్ధి చేసుకుంటూనే తన కుటుంబ సంక్షేమాన్ని సంరక్షించుకుంటూ ఉద్యోగం ద్వారానూ, ఇతర కార్యకలాపాల ద్వారానూ సమాజానికి, దేశానికి తన వంతు సహాయం అందిస్తుందనీ, అటువంటి స్త్రీ శక్తిసామర్థ్యాలను వెలికి తీసే విధంగా మహిళాసమితి చర్చా వేదికలు రూపొందించామని కార్యవర్గం తరపున గీత దమ్మన్న పేర్కొన్నారు.








ముఖ్యంగా స్త్రీలు, రాజకీయాలకి సంబంధించి 'స్త్రీ నాయకులు - అత్యవసర ప్రాధాన్యతలు' అన్న వేదికలో భారతదేశం తరపున నటి, శాసన సభ్యురాలు జయసుధ, అమెరికా తరపున మేరిలాండ్ రాష్ట్ర శాసన సభ్యురాలు అరుణ మిల్లర్ పాల్గొని తమ రాజకీయ అనుభవాలని వివరించారు. 'మనీ-మేరేజి-మదర్‌హుడ్-మైగ్రేన్' అనే నాలుగు 'ఎం'ల గురించి జరిగిన సదస్సులో మహిళా సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రముఖ రచయిత్రి వాసా ప్రభావతి, జ్యోతిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

### వాణిజ్య చర్చా సమావేశాలు

అనిల్ కిలారు నేతృత్వంలో వ్యాపార వాణిజ్య సమావేశాల కార్య వర్గం వివిధ అంశాలపై సభ్యులకి అవగాహన కలిగిస్తూ, భారత్ - అమెరికాల మధ్య వ్యాపార సంబంధాలు పెంపొందించే విధంగా కార్యక్రమాలు రూపొందించి నిర్వహించారు.

ప్లీనరీ సెషన్‌లో జరిగిన కీలకోపన్యాసాలలో ముఖ్య అతిథులు గీతం సంస్థల ఛైర్మన్ డా. ఎం.వి.వి.ఎస్ మూర్తిగారు, స్విస్ ఇండియా గ్రూప్ అధినేత ఎన్.టి. చౌదరి గార్లు తమ జీవితానుభవాల సారాన్ని సభ్యులతో పంచుకున్నారు

విద్య - విద్యుత్ - వైద్యం - పర్యటన - ఇన్‌ఫ్రాస్ట్రక్చర్- ఐటీ- ఈ ఆరు రంగాలకు సంబంధించి ప్రత్యేక చర్చా సమావేశాలు జరిగాయి. ప్రతి చర్చా వేదికకూ ఆ రంగంలోని ప్రముఖులు ఒకరు మాడరేటర్‌గా వ్యవహరించగా, భారత్ నుండి ఇద్దరు ప్రముఖులు, అమెరికా నుండి ఇద్దరు ప్రముఖులు ఆయా రంగాలలో లభిస్తున్న వ్యాపార అవకాశాల గురించి విశదీకరించారు. ప్రతి వేదికలోనూ ఇరు దేశాల వాణిజ్యసంస్థల మధ్య సహకారం పెంపొందించడం, కొత్త పెట్టుబడి అవకాశాలకి దారి కల్పించడం దిశగా చర్చలు నడిచాయి.

విద్యారంగ చర్చలో రెండు అమెరికను విశ్వ విద్యాలయాల డీన్‌లు పాల్గొనగా భారత్ నుండి బిట్స్ హైదరాబాద్ సంచాలకులు ప్రొ. వి.ఎన్. రావు, ఓక్‌రిడ్జ్





స్కూల్స్ అధినేత తుమ్మల నాగప్రసాద్ పాల్గొన్నారు. విద్యుత్‌రంగ చర్చావేదిక లో ప్రభుత్వ రంగం నుండి కేంద్ర విద్యుత్ శాఖ జాయింట్ సెక్రటరీ జి. సాయిప్రసాద్, ఏపీ ట్రాన్స్‌కో ఛైర్మన్ హీరాలాల్ సమారియా హాజరయ్యారు. ప్రైవేటు ఉత్పత్తిదారులైన యార్లగడ్డ ప్రసాద్, ఏ. నాగరాజు పాల్గొని విద్యుదుత్పత్తి మరియు పంపిణీలో ఉన్న సాధక బాధకాలను చర్చించారు. ఐటీ చర్చా వేదికలో ఆంధ్ర రాష్ట్ర మంత్రి పొన్నాల లక్ష్మయ్యగారితో పాటు ప్రభుత్వ సలహాదారు జె.ఎ. చౌదరి, వెంచర్ కేపిటలిస్ట్ దయాకర్ పుస్కూర్ పాల్గొన్నారు.

ఇన్‌ఫ్రా చర్చలో బొల్లినేని శీనయ్య ఎయిర్‌పోర్టులు, రహదారుల వంటి ప్రాజెక్టుల గురించి మాట్లాడగా, మురళీమోహన్ రిటెయిల్ భవన నిర్మాణాల గురించి మాట్లాడారు. వైద్యరంగంలో జరుగుతున్న మార్పుల గురించి డా. ప్రేమ్‌సాగర్ రెడ్డి, ప్రియా దాండేకర్ చర్చించారు. టూరిజంకు సంబంధించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తరపున టూరిజం సెక్రటరీ చందనా ఖాన్ మాట్లాడారు. తదనంతరం అమెరికాలో ఇండియన్ రెస్టారెంట్ బిజినెస్ రూపొందించి నడపడం గురించి మసాలా వాక్ భోజనశాలల అధినేత ప్రమోద్ ప్రొద్దుటూరి ఒక వర్క్‌షాప్ నిర్వహించారు.

ప్రతి వేదికకీ రెండు వందలకు తక్కువ కాకుండా సభ్యులు హాజరయ్యారనీ, చర్చలు, తదుపరి ప్రశ్నోత్తరాల కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయనీ కార్యవర్గం తరపున అనిల్ కిలారు చెప్పారు.

### తెలుగు భాషకి కట్టిన పట్టం

టివి5 సౌజన్యంతో నిర్వహించిన లఘుచిత్ర ప్రదర్శనకు 'మరుగున పడుతున్న మన తెలుగుభాషను ఎలా బతికించాలి? సమకాలీన సామాజిక సమస్యలకు పరిష్కారమార్గాలు ఏమిటి? తెలుగులో హాస్యాన్ని ఎలా పండించాలి?' తదితర అంశాలపై ఐదు నిమిషాల వ్యవధి గల చిన్ని చిత్రాలను ఆహ్వానించారు. వచ్చిన ఎంట్రీలని పరిశీలించి ఉత్తమ ఎంట్రీలకి బహుమతులు ప్రకటించారు.

అంతర్జాలంలో తెలుగు వినియోగం విస్తృతమైందని ఐటీశాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తెలిపారు. త్వరలోనే సంక్షిప్త సందేశాలను తెలుగులో పంపుకునే సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. కూచిపూడిని గిన్నిస్ బుక్‌లోకి ఎక్కించిన ఘనత అమెరికాలోని ఆంధ్రులకే దక్కిందని తెలుగు భాషాసంఘం అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు.

తెలుగుభాష పరిరక్షణకోసం ఎన్నో ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి చిరంజీవి కూడా తెలుగుభాషకు అమెరికాలోని ప్రవాసాంధ్రులు చేస్తున్న కృషిని చూసి ఆంధ్రప్రదేశ్‌లోని ఎందరో స్ఫూర్తి చెందుతున్నారని ప్రశంసించారు. జొన్నవిత్తుల రాసిన గీతాలకు ప్రత్యేక నృత్యాలను తీర్చిదిద్దారు. అమెరికాలో భారత రాయబారి అయిన నిరుపమారావు కూడా ఈ సభలలో ప్రత్యేకంగా పాల్గొన్నారు. అందరం తెలుగే మాట్లాడదాం, మా ఇంట్లో కూడా తెలుగే మాట్లాడతాం అంటూ చిరంజీవి తమ అధ్యక్షోపన్యాసంలో తెలుగుభాషపై తమకు గల మక్కువను ప్రత్యేకంగా వివరించారు. ఇంగ్లీషు కూడా నేర్చుకోవచ్చు, కాని తెలుగు భాషను ప్రేమిద్దాం, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ వాటి విలువను పెంపొందించుకుంటూ మనం ముందుకు సాగుదామని చిరంజీవి పిలుపు ఇచ్చారు.

విశిష్ఠ పోషక దాతలైన సేజ్ ఐటి, అపర్ణ కన్‌స్ట్రక్షన్స్, ఫార్చున్ బట్లర్ స్కై సిటి, ఫీనిక్స్ గ్రూపు, పారిశ్రామిక వేత్త ఎన్.టి. చౌదరిగార్ల వదాన్యత అభినందనీయం.



మూడు రోజుల పాటూ తెలుగు రుచులను ఘుమాయిస్తూ పసందైన విందుభోజనాలు వడ్డించారు నిర్వాహకులు. హాలు బహిరంగ ప్రదేశంలో ఏర్పాటైన అనేక చిత్ర, కళాప్రదర్శనలు, అమ్మకాల కేంద్రాలూ పలువురు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

ఉత్తర అమెరికా నలుమూలలనించీ వేల సంఖ్యలో సభలకు హాజరైన తెలుగువారు, బంధు మిత్రులను కలుసుకుని, సినీతారలను, నాయకులను, ఇతర కళాకారులను చూసి, అద్భుతమైన సంగీత, నాట్య, నాటక, సాహిత్యవినోదాలని ఆస్వాదించి, కొంచెం ఆధ్యాత్మికతని సంతరించుకుని, తెలుగు వంటల్ని రుచి చూసి, నిండిన మనసులతో తమతమ స్థానాలకు పయనమయ్యారు.

ఊహించనంత భారీ యెత్తులో జరిగిన ఈ మహాసభలకు నిరంతరం శ్రమించి విజయవంతంగా పూర్తి చేసిన డాలస్ స్థానిక బృందం ముఖ్యంగా తానా అధ్యక్షులు తోటకూర ప్రసాద్, మహాసభల సమన్వయ కర్త మురళీ వెన్నం, ఇతర కమిటీ సభ్యులు ఎంతైనా అభినందనీయులు.




# TANA EMERGENCY ASSISTANCE MANAGEMENT TEAM





**TANA EMERGENCY ASSISTANCE MANAGEMENT TEAM (TEAM Square)** is a service oriented wing of TANA that assists the Telugu people caught in dire and emergency situations. These include catastrophic incidents like homicides, suicides, accidents (mostly automobile, fire and water related), violence (particularly among working students), domestic violence (this has increased off late), encounters with law enforcement agencies, particularly the immigration department, and many health related incidents that affect our beloved Telugu community.

USA, a favorite destination for Telugu people for tourism, education, and employment, is generally a safe place. However, in the last few years, we have seen many catastrophic incidents in which many of our fellow Telugu people have been affected. TANA, as the premier organization of Telugus in USA, has been involved in providing aid and comfort to victims and their families in almost all these incidents. TANA perceived a mounting need to create a helping arm for our Telugu community and established TEAM Square in 2008 to help Telugu people residing or visiting North America. In this effort, TANA is helped by its generous and service-oriented members across North America who offered their assistance without hesitation.






The many incidents that TEAM Square has been involved in can be seen at http://www.tana.org/help-line/team-square-activities-list. TEAM Square has around 250 volunteers across North America who are available and willing to help 365 days a year, 24 hours a day. Information about the volunteers can be found at http://www.tana.org/help-line/contact-our-volunteers.




After carefully studying the circumstances surrounding some of the recent incidents, we see that while each incident is unique in many aspects, there are some common elements in these incidents. The total number of incidents is relatively small compared to the overall size of the Telugu community in USA. However, the impact of

these incidents is enormous on the families of the victims, who are often thousands of miles away. TANA has compiled a list of safety measures that can help residents and visitors alike in keeping safe. These guidelines can be found at http://www.tana.org/help-line/safety-guidelines.





So far, TEAM Square has helped in about 400 major catastrophic incidents and numerous medium to small scale incidents. It is not an exaggeration to say that there is not a week where TEAM Square volunteers do not receive a call for assistance. Even non-Telugus in emergency situations are reaching out to TEAM Square. As the reputation of TEAM Square has been increasing, demand for its services is also dramatically increasing.





Though many organizations exist to serve the Telugu people, TANA's TEAM Square stands tall when it comes to helping in emergency situations. TEAM Square became the role model for not just Telugu organizations but also to all the other ethnic Indian organizations in North America as well.

TEAM Square has been successful in growing the number of volunteers, but there continues to be a need to raise funds to help the victims. Over the past five years, TANA has raised about $500,000 towards the TEAM Square, but much of it, about $400,000, has already been used to help the victims in the needy times. There is a need to raise more money and develop a corpus fund for TEAM Square that becomes available in times of major catastrophes involving several Telugus.

To donate generously and give a helping hand to our beloved Telugu community, please visit "https://www.tana.org/foundation/donate" and select "TEAM Square" from the list.

*To become a volunteer or for all other communication, contact*

**Mohan Nannapaneni** - President
at president@tana.org (phone #) 508-612-6676

or

**Anjaiah Chowdary Lavu** - Joint Treasurer
at lachowdary@yahoo.com, 770-235-2709

# వికసించిన పువ్వు

## జ్యోతిర్మయి కొత్త

జ్యోతిర్మయి కొత్త 'శర్కరి' (http://themmera.blogspot.com) అనే తెలుగు బ్లాగుని 2011 నించీ నిర్వహిస్తూ తెలుగు బ్లాగ్లోకంలో తనదైన స్థానం సంపాదించుకున్నారు. కౌముది వెబ్ పత్రికలో 'బుజ్జిపండు కథలు' ధారావాహికంగా రాస్తున్నారు. నార్త్ కెరొలినా రాష్ట్రంలో నివాసం.





అప్పుడే వర్షం పడిందేమో ఆకులన్నీ తడితడిగా పచ్చగా మెరుస్తున్నాయ్. వర్షం బరువుకు వాలిన గులాబీ నుండి నీటిచుక్క నేల మీదకు జారుతోంది. చూరు నుండి నీళ్ళు ధారగా పడుతున్న చప్పుడు చిన్నగా వినిపిస్తోంది. ఉండుండి వీస్తున్న గాలికి మేపల్ ఆకులు మెల్లగా కదులుతున్నాయ్. మేఘాల మాటునున్న సూరీడు ఒక్కో కిరణాన్ని గురి చూసి పంపుతున్నట్లుగా ఏటవాలుగా పడుతోంది నీరెండ. వర్షం వెలిసిన తరువాత మాత్రమే కనిపించే అరుదైన వెలుగుతో మెరిసిపోతోందా ప్రదేశం. కిటికీలోంచి ఆ సౌందర్యాన్ని చూస్తూ టీ తాగుతోంది రాధిక.

"వెదర్ చాలా బావుంది కదూ," ఎప్పుడొచ్చాడో ఆమె వెనుక నిలబడి వున్నాడు మోహన్.

చిన్నగా నవ్వింది. "కాసేపలా బయట కూర్చుందామా?"

తలుపు తెరిచి బయటకు రాగానే చల్లగాలి ఆహ్లాదంగా పలకరించింది. గోడవారగా అల్లుకున్న జాజితీగ మెల్లగా ఊగుతోంది. తీగలో అక్కడక్కడా విరిసిన పూలు నక్షత్రాల్లా వున్నాయి. వీధిలో అప్పుడో కారు ఇప్పుడో కారు వెళ్ళడం తప్ప పెద్ద హడావిడేమీ లేదు. ఇద్దరూ వరండాలో ఉన్న కుర్చీల్లో కూర్చున్నారు.

"ఇంత తీరిగ్గా ఇలా బయట కూర్చుని చాలారోజులయింది కదూ!"

"ఊఁ ఆ గోవర్ధనం చెట్టు చూడండి వెన్నెలపువ్వులను కొప్పులో ముడుచుకున్నట్లు లేదూ..."

ఆమె చూపించిన వైపు చూశాడు. ముదురు ఆకుపచ్చని ఆకుల మధ్య తెల్లని పువ్వులు. మాట రానట్లుగా చూస్తూ ఉండిపోయాడు. బ్రతకడానికి జీవించడానికి మధ్య తేడా...

కాళ్ళు రెండూ పైకి పెట్టుకుని సర్దుకుని కూర్చుంటూ అడిగింది "చెప్పండి ఏంటి కబుర్లు?"

"లైఫ్ ఈజ్ గుడ్," పువ్వు మీద నుండి చూపు మరలుస్తూ ఆమె వైపు తిరిగాడు.

"ఏమిటీ..." కనుబొమలు ముడిచింది.

"నేను మొదలెట్టిన కొత్త కథ టైటిల్," చిన్నగా నవ్వాడు.

"ఓ... కథా... అయితే ఈసారి మీ కథలో కష్టాలేమీ లేవన్నమాట."

"అవి లేకపోతే ఇక కథేం ఉందీ..."

కారు శబ్దం విని పక్కకు చూశాడు. దూరంగా విజయ, కావేరి వీధి మలుపు తిరుగుతూ కనిపించారు.

"మీ ఫ్రెండ్స్ వాక్ చేస్తున్నారు, నువ్వూ వెళ్తావా?"

"లేదులే ఈమధ్య విజయ ఎందుకో అదోలా ఉంటోంది. నాతో సరిగా మాట్లాడ్డమే లేదు," చిన్నబోయిన మొహంతో చెప్పింది.

"ఎందుకు... ఏమైంది?" ఆశ్చర్యపోయాడు మోహన్.

మోహన్ ఆశ్చర్యపోవడానికి కారణముంది. వాళ్ళా ఇంటికి మారి రెండేళ్ళవుతోంది. విజయ వాళ్ళు ఆ పక్క వీధిలోనే ఉంటారు. పరిచయమైన దగ్గరనుండీ రాధికకు, విజయకు బాగా స్నేహం కుదిరింది. ఎక్కడికి వెళ్ళినా కలిసే వెళుతుంటారు. అటువంటిది ఈరోజు రాధిక ఇలా చెప్పడం...

"ఈమధ్య నేను వాకింగ్‌కి పిలిచిన ప్రతిసారీ బిజీగా ఉన్నానని చెప్తుంది. కొంచెంసేపటి తరువాత వేరెవరితోనైనా వాక్ చేస్తూ కనిపిస్తోంది," చెప్పింది రాధిక. తనూ పక్కకు చూస్తూ ఉండడంతో రాధిక మొహంలో భావమేదీ కనిపించలేదు మోహన్‌కి.

"ఏమైందో నువ్వడగలేదా?"

మౌనంగా ఉండిపోయింది. తను ఫోన్ చేసినా తామిద్దరి మధ్య సంభాషణ రెండు మాటలు తరువాత తడుముకోవలసి వస్తుందన్న విషయాన్ని అతనికి చెప్పలేదు.

"కారణం మెల్లగా తెలుస్తుందిలే, అప్పుడు ఆలోచిద్దాం ఏం చెయ్యాలో."

"నేనూ అలాగే అనుకున్నాను, కానీ... వద్దులెండి విషయమేదైనా, నాకు మీ క్లాస్ తప్పదు," అంటూ ఆపేసింది. భర్తకు విషయం చెప్పాలని లేదు రాధికకు, అర్థం చేసుకోకపోగా అనవసరంగా ఆలోచిస్తున్నావంటాడతను.

"అలా ఎందుకనుకుంటావ్ సమస్యకు మరో కోణం అనుకోవచ్చుగా."

"చూశారా, విషయం తెలియకుండానే మొదలెట్టారు," అంది కొంచెం కినుకగా.

"సారీ సారీ, నువ్వు పూర్తిగా చెప్పేంతవరకూ మాట్లాడను, చెప్పు."

"పోయిన నెలలో ఓరోజు పక్కవీధిలో కొత్తగా వచ్చిన రేణుకను పరిచయం చేద్దామని అందర్నీ టీకి పిలిచాను. కబుర్ల మధ్యలో కావేరి, 'ఏమైనా కొత్త పుస్తకాలున్నాయా?'అని అడిగింది. ఈమధ్య ఇండియా నుండి తెప్పించిన పుస్తకాలు, పత్రికలూ ఇచ్చాను. తనకు తెలుగుభాషన్నా, సాహిత్యమన్నా చాలా ఇష్టమని మీకు తెలుసుగా. ఇవ్వగానే పుస్తకాలు అలా తిరగేస్తూ పత్రికలో బహుమతి వచ్చిన మీ కవిత చదివి చాలా బాగుందని మెచ్చుకుంది. మిగిలిన వాళ్ళు కూడా మీకు అభినందనలు చెప్పమన్నారు. ఆ రోజే మీకా విషయం చెప్పాను గుర్తుందిగా! ఆ తరువాత ఓరోజు రేణుక ఫోన్ చేసి వాళ్ళింటికేవో కొనాలని పిలిస్తే, విజయ వాళ్ళ చిన్నబాబుకు జ్వరంతో ఉండడంతో తనకు రావడానికి కుదరక నేనొక్కదాన్నే తనతో కలసి షాపింగ్‌కి వెళ్ళాను.. ఆ తరువాత కూడా మేమో రెండుసార్లు అలాగే వెళ్ళాము. మరోసారి అందరం కలసినపుడు రేణుక మొక్కల గురించి మాట్లాడుతూ మనింట్లో మొక్కలు చాలా అందంగా ఉన్నాయంది. ఆ తరువాత నుండీ విజయ ప్రవర్తనలో మార్పు గమనించాను," సుదీర్ఘంగా చెప్పింది రాధిక.

"నువ్వేదో అపోహ పడుతున్నావ్ రాధీ..." అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్న మోహన్ని మధ్యలో ఆపేసింది.

"మీరలాగే అంటారని తెలుసు, అందుకే ఈ విషయం మీతో ఇన్నాళ్ళూ చెప్పలేదు. తను కావేరితో ఏమన్నదో తెలుసా... ఆ బహుమతి వచ్చిన మీ కవిత ఏదో ఇంగ్లీష్ కవితకు అనువాదం అని చెప్పిందట."

"అవునా... అలా ఎందుకు చెప్పిందబ్బా," కోపం పాలు కొంచెం ఉన్నా ఆశ్చర్యమే ఎక్కువ కనిపించింది మోహన్ స్వరంలో.

"నాకూ అదే అర్థంకాలేదు."

"ఏమయినా, వాళ్ళిద్దరూ మాట్లాడుకున్న విషయాలు కావేరి నీతో చెప్పకుండా ఉండాల్సింది," తన ధోరణిలో అన్నాడు మోహన్.

"తనకై తాను చెప్పలేదు. ఒకరోజు విజయ, నన్ను తప్ప అందర్నీ

భోజనానికి పిలిచింది, ఆరోజు నాకు చాలా బాధనిపించింది. నావల్ల తెలియకుండా ఏమైనా పొరపాటు జరిగిందేమో దిద్దుకుందామని కావేరితో మాట్లాడాను. అప్పుడు తను చెప్పిన విషయాలు విన్నాక నాకు బాధకంటే కూడా ఆశ్చర్యమే ఎక్కువ కలిగింది.''

"ఏం చెప్పిందట విజయ?'' కుతూహలంగా అడిగాడు మోహన్.

"ఏవైతేనేం లెండి, అవన్నీ అప్రస్తుతాలూ, అసత్యాలూనూ. విన్న కావేరికి, నాకూ కూడా తెలుసా విషయం.''

"మరెందుకోయ్ బాధ?'' అనునయంగా అడిగాడు మోహన్.

"బాధ నన్నేదో అన్నదనికాదు. అసలెందుకలా అని, మేమిద్దరం అంత స్నేహంగా ఉండేవాళ్ళమా కొన్ని విషయాల్లో నేను తనకంటే విభిన్నంగా ఉండడం, దానివల్ల అందరూ మనల్ని మెచ్చుకోవడాన్ని చూసి భరించలేకపోయిందా...'' బాధగా అంది.

"కొంతమంది మనస్తత్వం అంతే రాధీ, మనమేం చెయ్యలేం. కానీ ఎవరు చేసిన తప్పు వారికి తెలుస్తుంది. ఈ అబద్ధాలన్నీ నీటిమీద రాతలే... నిలకడ మీద నిజాలు అందరికీ తెలుస్తాయి.''

"విజయ అన్ని విషయాలూ చక్కగా ఆలోచించగలిగి ఉండి, ఈ అసూయతో, దాన్ని జయించలేని అసమర్ధత వల్ల అల్లిన అబద్ధాలతో, తన వ్యక్తిత్వానికి తనే తీరని కళంకం తెచ్చుకుంది. ఒక్కసారి తను మాట్లాడినవి అబద్ధాలని తెలిశాక ఎవరైనా తన మాటలు నమ్ముతారా... తను తీసుకున్న గోతిలో తనే పడుతుంది కదా అన్నదే నా బాధంతానూ.''

"మనసులో అసూయ కలగడం సహజం రాధీ... కాని బుద్ధి దాన్ని నియంత్రించగలిగినప్పుడు సమస్య అనేదే తలెత్తదు. మా మామయ్య ఎప్పుడూ ఓ మాట చెపుతుండేవారు.''

"ఏమనో...?!'' విషయం మోహన్‌తో పంచుకోవడంతో మనసు కొంచెం తేలికపడగా అడిగింది రాధిక.

"ప్రతి వ్యక్తి దగ్గర్నుండి మనం ఎంతో కొంత నేర్చుకోవాలి,'' అని చెప్పాడు.

"ఈ విషయంలో ఏం నేర్చుకుంటాం. ఇక్కడ నేర్చుకోకూడనిదే ఉంది కదా,'' ఖాళీ కప్పును పక్కన పెట్టింది.

"నేర్చుకోవలసింది ఉంది రాధీ, కొంతమందిని చూసి ఎలా ఉండాలో నేర్చుకోవాలి, మరి కొంతమందిని చూసి ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి,'' గాలికి కదులుతున్న రాధిక ముంగురులు చూస్తూ చెప్పాడు.

"అంటే ఎప్పటికీ నేర్చుకుంటూనే ఉండాలన్నమాట,'' అంది నవ్వుతూ.

"సరిగ్గా చెప్పావు, అప్పుడే మనసు, బుద్ధి రెండూ కలసి పనిచేస్తాయి... నిన్నో విషయం అడిగితే బాధ పడవుగా?''


"ఏమిటో చెప్పండి.''

"కావేరి నీతో అబద్ధం చెప్పి ఉండొచ్చు.''

"మీకెందుకలా అనిపించింది?''

"మన గురించి తనలా చెప్పినప్పుడు కావేరి కూడా దూరంగా ఉండాలి. అలా కాకుండా ఆ ఇద్దరూ మామూలుగా ఉన్నారంటే...''

"అదా...? కోరి ఎవరూ పక్కవారితో వైరం తెచ్చుకోరు, ప్రమాదకరమైన వ్యక్తులేతే తప్ప. విజయ అంత ప్రమాదకరమైన వ్యక్తి కాదను



కుందేమో. అయినా వాకింగ్‌కి వెళ్ళినంత మాత్రాన ఏమవుతుంది?''

"అలా అని కాదు మన విషయంలో అబద్ధం ఆడింది కదా... తన విషయంలో కూడా...''

"తెలిసిందిగా, జాగ్రత్త పడుతుంది. ఇంత ఆలోచన ఎందుకూ, మన విషయంలో తనకేదో నచ్చలేదనుకుంటే పోలా.''

"నీకేమీ బాధనిపించదా?''

"ఎందుకనిపించదు... పుట్టిన ఊరికి, దేశానికి చాలా దూరంలో ఒంటరి జీవితం గడుపుతున్నాం. 'ఒంటరి' అన్నానని అపార్ధం చేసుకోకండి. మనసులో మాట చెప్పుకోవాలంటే దూరానున్నవారికి ఇక్కడ పరిస్థితి అర్థంకాదు, పరిచయమైన వాళ్ళతో బంధాలు ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తాం. అలాంటిది ఇలాంటివి ఎదురైనప్పుడు చాలాబాధగానే ఉంటుంది,'' ఇద్దరూ కాసేపు ఆలోచనలో ఉండిపోయారు.

"చిన్ని జీవితం. అపోహలు, అపార్థాలు మనసులో పెట్టుకుంటే ఈ అందమైన ప్రకృతిని ఆస్వాదించగలమా,'' తనలోతాను అనుకున్నట్లుగా అంది రాధిక.

"గోవర్ధనం పూవు తెల్లగా కనపడాలంటే బుద్ధి వికసించాలి మరి.''

"గోవర్ధనానికా...?''

"ఎవరికో తెలియకే అడిగావా?''

సమాధానం చెప్పకుండా నవ్వేసింది.

"నువ్వు నాకు నచ్చావ్,'' అన్నాడు.

"మరో కథ టైటిలా?''

కాదనట్లు తల అడ్డంగా ఊపాడు.

"ఇంత అర్థాంతరంగా నచ్చడానికి కారణమేంటో?''


"తను నీపట్ల సరిగ్గా ప్రవర్తించకపోయినా కూడా కోపం తెచ్చుకోక ఇలా ఆలోచించావు చూడు అందుకే.''

"మన పెళ్ళయి పదేళ్లయిందిగా... సహవాస దోషం!'' అంటూ హాయిగా నవ్వేసింది రాధిక. శృతికలిపాడు మోహన్.

"చలి మొదలైంది... ఇక లోపలకు వెళదామా,'' అంటూ పైకి లేచింది.

'కథగా కల్పనగా కనిపించెను నాకొక దొరసాని...' మదిలో మెదిలిన పాటను చిన్నగా పాడుతూ ఆమెననుసరించాడు.

# మిగిలిన ఉన్న ఆ ఒక్క వర్ణచిత్రాన్ని కాపాడుకొందాం!



ఈమని శివనాగిరెడ్డి, స్థపతి

ఆదిమ మానవుని అడుగుజాడలకు అద్దం పట్టిన తెలుగునేలపై శిలాయుగంలోనే చిత్రకళ పురుడు పోసుకుంది. తెలంగాణ-రాయలసీమ జిల్లాల్లో దాదాపు 25కు పైగా స్థావరాల వద్ద గుహల్లోనూ, కొండచరియల పైనా ఆనాటి వర్ణచిత్రాలు అప్పటి సృజనకు ఆనవాళ్లుగా నిలిచి ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలో రేగొండ, వరంగల్ జిల్లాలో పాండవులగుట్ట, కర్నూలు జిల్లాలో కేతవరం, మహబూబ్‌నగర్ జిల్లాలో సంగనోన్ పల్లి, కడప జిల్లాలో చింతపల్లి, నెల్లూరు జిల్లాలో నాయుడుపల్లి శిలాయుగపు చిత్రకళకు కొన్ని ఉదాహరణలు.

మళ్లీ శాతవాహనుల కాలంలో తెలుగువారి చిత్రకళ ఎల్లలు దాటి చక్కటి అంగసౌష్టవం, సొగసు, సోయగాలతో అలరారిన దాఖలాలు అజంతా గుహల్లో వెలుగు చూశాయి. ఆ తరువాత చిత్రకళ లేదని కాదుగానీ మళ్లీ కళ్యాణీ చాళుక్యుల కాలపు వర్ణచిత్రాలు మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని ఒక శివాలయపు గోడల పైన కనిపించాయి. అహవమల్ల సోమేశ్వరుని పాలనాకాలంలో నలుపు, పసుపు, ఎరుపు రంగుల్లో వేసిన ఉమామహేశ్వర, నందీశ్వరుల బొమ్మలు మధ్యయుగ ప్రారంభకాలపు వన్నెల్ని కళ్లకు కడుతున్నాయి. అస్పష్టంగా ఉన్నా, చక్కటి చారిత్రక ఆధారాలైన ఈ రంగుల బొమ్మలు మానసోల్లాసంలో వర్ణించిన వర్ణచిత్ర సంప్రదాయానికి మచ్చుతునకలు. రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో డా॥ వై.ఎస్.ఆర్.ఎ.పి. స్టేట్ మ్యూజియంలో వీటిని చూడవచ్చు.

కాకతీయుల కాలం అన్ని రంగాల్లో మాదిరిగా వర్ణచిత్రాలకు కూడా స్వర్ణయుగమే. కొంచెం తరువాతి కాలంలో రాసినా, క్రీడాభిరామంలో పేర్కొన్న మట్టెవాడలోని మాచలదేవి విలాసగృహం కప్పులు, గోడలపై గల రకరకాల రంగుబొమ్మలు, నాటి చిత్రకారుల పనితనాన్ని తెలియజేస్తున్నాయి. ఈ వర్ణచిత్రాలు ఇప్పుడు లేకపోయినా తెలుగువారి చిత్రకళా సాంప్రదాయాన్ని, నైపుణ్యాన్ని గుర్తుకు తెస్తున్నాయి.

చారిత్రక ఆధారాలు ఎంత తక్కువగా ఉంటే వాటి విలువ అంత పెరుగుతుంది. ఒకటో, రెండో ఆధారాలుంటే అలాంటి అరుదైన ఆధారాలను 'ప్రాణాధారాల్లా చూసుకుంటున్నాయి ప్రపంచ దేశాలు. ఇలా మనకు కూడా ఒకటీ, రెండు వర్ణచిత్రాల ఆధారాలు కాకతీయుల కాలానికి చెందినవే ఉన్నా, అల్లుని నోట్లో శని అన్నట్లుగా అవగాహన కల్పించలేక, ఉన్న ఆధారాల్ని భద్రపరచుకోలేక, నిర్లక్ష్యాన్ని నిలువెల్లా కప్పుకొన్న చక్కటి ఆధారం నల్లగొండ జిల్లా సూర్యాపేటకు పట్టుమని పదిగజాల దూరంలో నున్న రేచర్ల వంశపు రెడ్ల రాజధానిగా భాసిల్లిన పిల్లలమర్రి దేవాలయం రంగమండప దూలంపై ఉంది. దేవదానవ యుద్ధతంత్రంలో భాగంగా అమృతమథన దృశ్యాన్ని నాటి చిత్రకారుడు కడు హృద్యంగా చిత్రీకరించాడు. కాకతీయుల సామంతులైన రేచర్ల రెడ్ల వారసత్వానికి ప్రతీకగానే కాక, అప్పటి తెలుగువారి వన్నెలకు ఉన్న ఒకే ఒక చిన్న ఆధారంగా దీనిని మనం కాపాడుకోవాలి. ఆ గీతల రాత మారకముందే, పరిరక్షించుకొని భావితరానికి తెలియజెప్పాలి. నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యమన్న అపప్రథను రాష్ట్ర పురావస్తు శాఖ తొలగించుకొని అరుదైన ఈ చారిత్రక ఆధారాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవటానికి ఇకనైనా పూనుకోవాలి!

నడుస్తున్న చరిత్ర సౌజన్యంతో




నారాయణస్వామి శంకగిరి

## స్పెల్లింగ్ బీ విజేత తెలుగు తేజం

# అరవింద్ మహంకాళి

ఈ సంవత్సరం కూడా స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బీ పోటీలో తెలుగు పతాకం సగర్వంగా ఎగిరింది. మే 30 న జరిగిన నేషనల్ స్పెల్లింగ్ బీ పోటీలో మన తెలుగు పిల్లవాడు అరవింద్ మహంకాళి విజేతగా నిలిచి, గత సంవత్సరం స్నిగ్ధ నందిపాటి (శాన్‌డియాగో) నిలపెట్టిన జయకేతనాన్ని ఇంకా పై ఎత్తుకు తీసుకువెళ్ళాడు. క్వీన్స్, న్యూయార్కు వాస్తవ్యులైన శ్రీనివాస్, భవాని మహంకాళి దంపతుల పెద్దకుమారుడైన అరవింద్ పోటీ గెలిచే సమయానికి ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. తండ్రి శ్రీనివాస్ ఐఐటీ మద్రాసు గ్రాడ్యుయేటు. ఐటీ కన్సల్టెంటుగా పని చేస్తున్నారు. తల్లి భవాని డాక్టర్ (నెఫ్రాలజిస్ట్). అరవింద్ వాళ్ళ బడి ప్రిన్సిపాల్ ఏంథనీ ఆర్మ్ స్ట్రాంగ్, తమ విద్యార్థికి మద్దతునిచ్చేందుకు వాషింగ్టన్ డీసీలో జరిగిన పోటీ ఫైనల్సుకి హాజరయ్యారు. అరవింద్ ఫైనల్సులోకి రావడం బడిలో ఒక ఉత్సవ వాతావరణాన్ని నెలకొల్పిందనీ, తన తరగతి పిల్లలందరినీ అరవింద్ ఉత్తేజపరిచాడనీ ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తానాపత్రిక సంపాదకుడు నారాయణస్వామి అరవింద్‌తో ఈ పోటీలో పాల్గొనడంలో అతని అనుభవాలని గురించీ, ఇతర ఇష్టాలని గురించీ ముచ్చటించారు.

*స్పెల్లింగ్ పోటీలలో పాల్గొనాలనే ఆలోచన ఎలా వచ్చిందంటే:* “నాకు తొమ్మిదేళ్ళప్పుడు ESPN టీవీ ఛానల్లో ఈ పోటీ ఫైనల్సు జరగడం చూశాను. కొంచెం కృషి చేస్తే నేను కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చునని అనిపించింది,” అన్నాడు. తల్లిదండ్రులిద్దరూ కూడా అంగీకరించి ప్రోత్సహించారు. పోటీలకి అధికారిక నిఘంటువైన మరియం వెబ్బర్ డిక్షనరీని కొని పెట్టారు. అప్పటినించీ అరవింద్ సాధన మొదలయింది. పదేళ్ళ వయసులో మొదటిసారి పోటీ చేసినప్పుడే ఫైనల్సుకి చేరుకోవడమే కాక ఫైనల్సులో తొమ్మిదవ స్థానాన్ని సాధించాడు. ఆ తరువాత రెండేళ్ళలోనూ మూడో స్థానంలో నిలిచాడు. అయినా తల్లిదండ్రులనించి ప్రోత్సాహమే తప్ప వత్తిడి ఏమీ లేదంటున్నాడు అరవింద్. పోటీలకి వచ్చిన ఇతర పిల్లల అనుభవం కూడా ఇంచు మించు ఇలాగే ఉన్నదిట.

*పోటీలకి ఎలా తయారవాలంటే:* రోజుకి నాలుగు గంటలు ఈ తయారీ మీద గడపాలని తన ధ్యేయంగా పెట్టుకున్నాడు. అయితే అది అన్ని రోజులూ కుదిరేది కాదు. హోంవర్కులు, ఇతర బడిపనులు, ఇంకా చిన్న చిన్న సరదాలు, ఆటపాటలు. ఈ పోటీల్లో పాల్గొనడానికి తానేమీ త్యాగాలు చెయ్యలేదు. అసలు పోటీలోకి వెళ్ళాలన్నది అతని ఆలోచనే కాబట్టి, తల్లిదండ్రులు కానీ మరొకరుగానీ ఇందులో బలవంతం చేసే ప్రశ్నేలేదు. అడుగు పెట్టాలన్న తొలి ఆలోచనతో బాటుగానే, దానికి అవసరమైన శ్రద్ధ, పట్టుదల కూడా అరవింద్ స్వంత కృషి ఫలితమే. డిక్షనరీ మొదటి సాధనం. దానితోబాటే వచ్చిన CD ROM అదనపు సాధనం. “స్పెల్లింగ్ బీలో పాల్గొనడం అంటే చాలామంది వేలాది మాటల్ని బట్టీ కొట్టడం అనుకుంటారు కానీ అది సరికాదు. భాష నిర్మాణంలో ఉండే నమూనాలనీ, అలాగే, పదాలు ఉచ్ఛరించడానికీ వాటి స్పెల్లింగుకీ ఉండే సంబంధాలనీ అధ్యయనం చేశాను. అంతేకాక ఏయే పదం ఎక్కణ్ణించి ఎలా పుట్టింది (దీన్నే ఎటిమాలజీ లేక వర్డ్ ఆరిజిన్స్ అంటారు) తెలుసుకోవడం కూడా స్పెల్లింగ్ చెప్పడానికి చాలా ఉపయోగిస్తుంది,” అని చెప్పాడు.






అందువల్ల, డిక్షనరీ పుస్తకమే కాక CD ROM కూడా ఉండడం బాగా ఉపయోగించిందనీ, దాని వల్ల ఒకే సమూహానికి చెందిన పదాలని వెదికి తెలుసుకోవడం వంటి పనులు సాధ్యమయ్యాయి. ఇంతకు మించి వేరే కృషి ఏమీలేదని చెప్పాడు. ఒక క్రీడాకారుడు ఏ ఒలింపిక్స్‌లోనో పాల్గొనా లంటే ఎలా ఏకాగ్రతతో, పట్టుదలతో సాధన చేస్తాడో, అటువంటి ఏకాగ్రత, పట్టుదల ధ్వనించాయి అరవింద్ మాటల్లో.

*పోటీ ఫైనల్సు ఆఖరి క్షణానికి చేరినప్పుడు:* కొద్దిగా టెన్షను ఫీలయినది నిజమే కానీ, ఆ క్షణంలో కూడా అరవింద్ అక్కడ ఇవ్వబడుతున్న మాట మీదనే తన ధ్యాస అంతా కేంద్రీకరించాడు. గెలుపు అందుబాటులోనే ఉంది, ఇది సరిగ్గా చెప్పేస్తే నేను గెలిచేస్తాను - ఇటువంటి ఆలోచనలేవీ అతని దరిదాపుల్లో లేవు. జడ్జీగారు పలుకుతున్న పదాన్ని శ్రద్ధగా వినాలి, స్పెల్లింగ్ సరిగ్గా చెప్పగలగాలి అనే అతని ఆలోచన. అయితేతే టీవీలో చూస్తున్నప్పుడు, కార్యక్రమ సంధాత నోటి వెంట కనైడెల్ (knaidel) అనే పదం వెలువడగానే అరవింద్ మొహంలో చక్కటి చిరునవ్వు విరిసింది. అతనికి ఆ పదం తెలుసునని చూసేవారందరికీ అర్థమైపోయింది. అయినా అప్పటికీ అరవింద్ ఏ మాత్రం తొణక్కుండా, ఆ పదానికి అర్థమూ, ఆ మాట పుట్టిన మూలమూ అడిగి తెలుసుకుని, అప్పుడు మాత్రమే, స్పష్టంగా తొట్రుపాటు లేకుండా స్పెల్లింగ్ చెప్పాడు. మరుక్షణం ఆ స్టేజి మీద కన్ఫెట్టీ వర్షం కురిసి, ప్రేక్షకుల హర్షధ్వానాలతో కోలాహలం మిన్ను ముట్టింది కానీ, అరవింద్ మొహంలో ఒకవిధమైన ప్రశాంతత. అదేవిటి, అంత గొప్ప విజయం సాధించాక అలా మెదలకుండా ఉండిపోయావు అనడిగితే, పోటీ అయిపోయిందనీ, తాను గెలిచాననే స్పృహ ఇంకా మనసులోకి ఇంకలేదనీ, పూర్తిగా అర్థం కావడానికి చాలాసేపు పట్టిందనీ చెప్పాడు అరవింద్.

*ఈ వేసవిలో:* టెన్నిస్ ఆడుతూ, ఇష్టమైన పుస్తకాలు చదువుతూ సరదాగా గడుపుతున్నాడు. జూలై నెలలో అర్షవిద్యా గురుకులం వారు సైలర్స్ బర్గ్, పెన్సిల్వేనియా రాష్ట్రంలో జరిపే సంస్కృతభాష వారంరోజుల కేంపుకి వెళ్ళొచ్చాడు. అక్కడ సంస్కృత భాషలో ప్రాథమిక పాఠాలు చెప్పారుట. అరవింద్‌కి టెన్నిస్ ఆడ్డమన్నా, చూడ్డమన్నా ఇష్టం. ఇంకా, పుస్తకాల్లో పాత క్లాసిక్ పుస్తకాలు, సైన్సు ఫిక్షను కథలు చదవడం ఇష్టం. ఇప్పుడు నువ్వింత పెద్ద విజయం సాధించాక మీ తమ్ముడి మీద వత్తిడి పెరిగిపోతుందేమో అంటే, నవ్వేసి, "అదేం లేదు. వాడికి ఇష్టమైతే పోటీల్లో పాల్గొంటాడు. నేను పోటీ చేస్తూ ఉండడంతో వాడికీ బాగానే ఆసక్తి పెరిగింది." అన్నాడు.

ఈ ఇంటర్వ్యూలో అరవింద్ ఇంగ్లీషుతోబాటు తెలుగు కూడా చక్కగా మాట్లాడాడు.

వచ్చే ఏటి నించీ మన్‌హటన్ లోని ప్రతిష్ఠాత్మక ఉన్నత పాఠశాల స్టుయ్ వెసాంట్ హైస్కూలులో చేరబోతున్న అరవింద్‌కి ఫిజిక్సులో ఉన్నత విద్య నభ్యసించాలనీ, క్వాంటం ఫిజిక్సులో పరిశోధనలు చెయ్యాలనీ కోరిక. అతని ఆశయాలు నెరవేరాలని ఆశీర్వదిద్దాం.

## నేషనల్ స్పెల్లింగ్ బీ లో తెలుగు ఛాంపియన్లు

గత పన్నెండేళ్ళలో తొమ్మిదిమంది భారత సంతతి పిల్లలు నేషనల్ స్పెల్లింగ్ బీ ఛాంపియన్లుగా గెలవటం అమెరికన్ మీడియా ప్రపంచంలో కలకలం సృష్టించింది. అంతకన్నా ఆశ్చర్యకరమైన, గర్వకారణమైన విషయం, ఆ తొమ్మిదిమందిలో నలుగురు తెలుగు పిల్లలు. 2002లో డెన్వర్‌కు చెందిన ప్రత్యూష్ బుడ్డిగ ఈ గౌరవం అందుకొన్న మొదటి తెలుగు బాలుడు, ఆ మరు సంవత్సరమే డాల్లస్ నుంచి వచ్చిన సాయి గుంటూరి ఈ పోటీలో విజయం సాధించాడు. మళ్ళీ 2012, 2013లలో వరుస సంవత్సరాలలో స్నిగ్ధ నందిపాటి, అరవింద్ మహంకాళి ఈ పోటీలలో ఛాంపియన్లుగా నిలచారు.

రాజీవ్ తరిగోపుల, శ్రీనివాస్ అయ్యగారి ఫైనల్స్‌లో 3,4 స్థానాల వరకూ చేరుకోగా, 2004లో ముందు రౌండ్‌లో తన కొచ్చిన మాటకు స్పెల్లింగ్ చెప్పబోతూ స్పృహ తప్పిన అక్షయ్ బుడ్డిగ (ప్రత్యూష్ తమ్ముడు), మళ్ళీ లేచి తన మాటకు సరైన స్పెల్లింగ్ చెప్పి అందర్నీ నిర్ఘాంతపరచడమే కాక, ఆ తర్వాత చాలామందిని ఓడించి ఆఖరు స్థాయివరకూ వెళ్ళి తన ప్రత్యర్థితో 15 రౌండ్లపాటు పోరాడి, చివరకు రెండో స్థానంలో నిలచాడు.



రాజేష్ వీరపనేని




# తానా గ్లోబల్ సైన్స్ ఫెయిర్ 2013

అవును, తెలుగువారికి నోబెల్ ప్రైజ్ వచ్చేది ఎప్పుడు? ఈ ప్రశ్నకు సమాధానం మన చేతుల్లోనే ఉంది. మనం మన పిల్లలకి శాస్త్రవిజ్ఞానాన్ని ఒక పద్ధతి ప్రకారం అలవరచుకోవడం అలవాటు చేయడంలో ఉంది. వారిని ఆ రంగాల్లో ఎదగనీయటం లో మనం చూపే ఆసక్తి పై ఆధారపడి ఉంది.

నిజానికి శాస్త్రవిజ్ఞానం అనేది మానవాళి తమ గురించి, పరిసరాల గురించి తెలుసుకోవడానికి తరతరాలుగా చేస్తున్న ప్రయత్నాల గాథ. ఇది పిల్లల దగ్గర నుంచే మొదలవుతుంది. పిల్లలు సహజ శాస్త్రవేత్తలు. తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం శోధించి సాధించడం వారు సహజంగా చేసే పని. కాని మారుతున్న ఈ పోటీ ప్రపంచంలో ర్యాంకుల, మార్కుల గందరగోళంలో పడి అలా సహజంగా చేసే పనిని మనం అనుక్షణం అడ్డుకుంటున్నాం. దీనివల్ల పిల్లల్లో శాస్త్రవిజ్ఞాన స్పృహ రానురానూ తగ్గిపోతోంది.



కళ, సంగీత సాహిత్యాలు లేని జీవితం ఎలా పరిపూర్ణం కాదో, సైన్స్ లేని జీవితం కూడా అసంపూర్ణం. సైన్స్ అంటే అర్థంకాని ఫార్ములాలు, గూఢమైన సిద్ధాంతాలే కాదు, వాటి వెనుక దాగి ఉన్న అనుభవాలు, భావనలు కూడా. విజ్ఞానశాస్త్రంలోని విషయాలను లోతుగా శోధించకుండా, ఆ విషయాలను కంఠతాపట్టడం వలన వచ్చే మేలుకన్నా, కీడే ఎక్కువ. విషయ పరిజ్ఞానం అనేది జీవంలేని సమాచారంగా తయారవడమే కాకుండా, విద్యార్థులకు వాటిపట్ల విముఖత ఏర్పడే ప్రమాదం ఉంది.

సైన్సు చదవడం అంటే వైజ్ఞానిక ఫలితాలను గుర్తుపెట్టుకోవడం మాత్రమే కాదు, ఫలితాలు అనేవి ఒక సుదీర్ఘ వైజ్ఞానిక ప్రక్రియలో చివర వచ్చేవే కాని ఆ ఫలితాల కన్నా వాటిని ఆవిష్కరించిన ప్రక్రియను సమూలంగా అధ్యయనం చెయ్యడం వలన ఉపయోగాలు అనేకం. ఇది దృష్టిలో పెట్టుకొనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి సంతతికి చెందిన విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని వెలికితీసి, శాస్త్రవిజ్ఞానం పై వారికి గల ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో 'తానా గ్లోబల్ సైన్స్ ఫెయిర్'కి రూపకల్పన జరిగింది. తానా నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలలో మరో కొత్త కోణం ఇది. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. తానా అధ్యక్షులు తోటకూర ప్రసాద్, ఫెయిర్ ఛైర్మన్ రాజేష్ వీరపనేనిగారి ఆధ్వర్యంలో అంతర్జాల వేదికపై ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఈనాడు, ఈటీవీ2 వారు మీడియా స్పాన్సర్స్‌గా వ్యవహరించారు. ఐ.ఎస్.సి. పూర్వ అధ్యక్షులు, గ్లోబల్ ఫెయిర్ గౌరవ సలహా మండలి అధ్యక్షులు అయిన ప్రొ॥ ఆర్. రామమూర్తిగారు ఈ తానా సైన్స్ ఫెయిర్‌ని ప్రారంభించారు. దాదాపు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాలు కొనసాగాయి.



## సైన్స్‌ఫెయిర్ ముఖ్య ఉద్దేశాలు

- తెలుగువారి సంతతికి ప్రపంచస్థాయి వేదిక కల్పించడం. తద్వారా వారిలోని సృజనాత్మకశక్తిని వెలికితీయడం.
- ప్రశ్నించి, సాధించి శోధించే ప్రవృత్తిని, నైపుణ్యాన్ని పెంపొందించడం.
- భావవ్యక్తీకరణ, సహచర విద్యార్థులతో కలిసి ఉమ్మడికృషి, నాయకత్వ లక్షణాల అభివృద్ధి.

## కొన్ని విశేషాలు

- ఐదు దేశాల నుండి సుమారు వెయ్యికి పైగా విద్యార్థులు తమ ప్రాజెక్టులు ఈ ఫెయిర్‌కి నమోదు చేసుకున్నారు. వీటిలో 180 ప్రాజెక్టులు రెండవ దశకు ఉత్తీర్ణత సాధించాయి. వాటిలో మేలైన 40 ప్రాజెక్టులను మలిదశలో ఫైనల్స్‌కి ఎంపిక చేయడం జరిగింది.

# తెలుగువారికి సైన్స్‌లో నోబెల్ బహుమతి ఎప్పుడు?



- సుమారు 80 మంది న్యాయనిర్ణేతలు రెండు దశలలో అర్హులను ఎంపిక చేశారు.
- వందకు పైగా స్వచ్ఛంద సేవకులు ఈ ఫెయిర్ విజయానికి నిర్విరామ కృషి చేశారు.
- 250 మందికి పైగా ఉపాధ్యాయులు తానా సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థులను ప్రోత్సహించారు.
- మారుమూల పల్లెల నుండి కూడా విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లలో పాల్గొని అక్కడ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తానా సైన్స్ ఫెయిర్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.
- భారత కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సైన్స్ రైలు ఆగిన ప్రతి ప్రదేశంలో తానా సైన్స్ ఫెయిర్ విధివిధానాలు చెప్పే ప్రదర్శన ఏర్పాటు.
- ఈనాడు, ఈటీవీ2 సమాచార, ప్రసార సాధనాల ద్వారా అనేక లక్షల మందికి ప్రపంచవ్యాప్తంగా తానా సైన్స్ ఫెయిర్ గురించి ఎప్పటికప్పుడు వివరాలు ప్రకటించడం జరిగింది.
- ఆంధ్రప్రదేశ్, యుఎస్ఎలలో మొత్తం 50,000కు పైగా తానా సైన్స్ ఫెయిర్ వివరాలతో విద్యార్థులకు కరపత్రాల పంపిణీ చెయ్యడం జరిగింది.



## *Winners in TANA Global Science Fair*

**Grand Prize Winner (Rs. 1,00,000/-)**: **Somayajulu Dhulipala** is from FIITJEE, Hyderabad. His project is "Determining the mass of Jupiter" in Earth and Planetary Science category.

### First Place

Somayajulu Dhulipala, Vaibhav Vavilala, Nikhil Budama, A. Maithri Reddy, M. Srithi Reddy, G. Samhitha Reddy, G. Nirnaya Reddy, Venkat Jonnakuti, Anirudh Jagdish, Dhruhin Kurli, Saisriram Surapaneni, Harish Seenappa, Harish Kodeppa, Lakshmipriya Subramanyam, Swetha Venkatesh, Mahima Chillakanti.



### Second Place

Saikrishna Bolla, Sai Sekhar Kovur, D. Shashank, Dheeraj Pammi, K.S.S. Aneesh, Abhilash Potluri, Snigdha Malladi, Meghana Nadella, Veenadhari Kollipara, Rajiv Nelakanti, Kirthi Chillakanti, Shravya Yermal, Ammar Zarief Azrai, Mohd Annuar, Vineeth Raghava Meka, Prasad RVMV, A. Vishwa Mohan, K. Srija Reddy, Sampath Duddu, Yeshaswi Nagam.

Best Mentor Award: Srinivas S.G., India
Best Teacher / Project Guide: Chaya Devi, Tirupathi
Best Volunteer: Mr. Praveen Kumar Gorakavi
Best Rural School with Science Fair Guidance: Kommareddy Talent High School, Bantumilli
Best Judge: Choppalli Venkata Krishna Rao
Grand Prize and Second Prize is sponsored by Challa Foundation (Dr. Sasala Challa)




**Core Committee: Rajesh Veerapaneni,** Chairman, TANA-GSF; Pratap Yalamanchili, Advisory / Promotion; Seshagiri Rao Sunikara, Advisory/Promotion; Srinivas Gunturi, Sponsorships/Publicity; Srinivas SG, Promotion/Publicity- India; Srinivas Pamidimukkala, Judges Co-ordination; Mr. Praveen Kumar Gorakavi, Scientists/Judges Coordination; Srinikesh Reddy, Sponsorships/Publicity; Vijaya Lanka, Communications/Publicity; Monisha Veerapaneni, International Student Co-ordination/Advisory; Dr. Sasala Challa, Publicity/Promotion.

**Advisory Committee:** Dr. R. Ramamurthy FNA, FNASc, FNAAS; Honble Advisory Board Chair; Vidyasagar Mathukumalli; Dr. Malireddy Srinivas Reddy; Mr. Prasad Thotakura, Ex President-TANA; Mr. Mohan Nannapaneni, President-TANA; Dr. Jampala Chowdary, Executive Vice President, TANA; Mr. Ram Yalamanchili, Dr. Pudur Jagadeeswaran, Dr. Srini P. Potluri, Dr. Viswanatham Puligandla, Dr. Sita Mulukutla, Dr. BG Sidharth, Dr. RK Chadha.

### కథల జన్మరహస్యాలను బద్దలు కొట్టిన తానా సంకలనం

# కథ నేపథ్యం

గత శతాబ్ది మూడవ దశకంలో ముంబయిలో, విజయవాడ మారుతీ టాకీసులో ఒకేసారి ఆలం ఆరా చిత్రం విడుదలైనప్పుడూ, ఆ తర్వాత చాలాకాలం పాటూ కొందరు సినీ ప్రేక్షకులు నటులు వేషాలు మార్చుకుంటున్నారేమో అనుకుంటూ థియేటర్ తెర వెనకవైపు గోడ దగ్గరకు వెళ్లి చూసేవారట. మేట్నీ షోలో హీరో ఎన్టీ రామారావు విలన్ రాజనాలను చంపేస్తే, నైట్ షోకి తిరిగి రాజనాల ఎలా బతికి వచ్చేవాడో చాలామంది పిల్లలకి, కొందరు పెద్దలకు కూడా తెలిసేది కాదట. అలా మెల్లిగా తెర వెనుక ఏం జరుగుతోందో తెలుసుకోవడం, దాన్ని ముఖ్యమైన విజ్ఞానంగా భావించడం, ఎక్కడ బడితే అక్కడ చర్చించుకోవడం- ఇప్పటికీ పరిపాటిగానే ఉంది. ఆ ఆసక్తి పెరిగిందే కానీ తగ్గలేదు.

ఆ ఆసక్తే సినీరంగం ఓ మహావృక్షంగా ఎదగడానికి దోహదం చేసింది. కథ విషయం కూడా అంతే. చాలామందికి కథ వెనుక ఉన్న కథ ఏమిటో తెలుసుకోవాలనే ఉత్సాహం ఉంటుంది. రచయితలు కథలు ఎలా తయారుచేస్తారు? కథలు ఎలా పుడతాయి? ఎలా పెరుగుతాయి? వాళ్లకి ఆ కథలు ఎక్కడ దొరుకుతాయి? ఎక్కడ నుండి వస్తాయి? వాళ్లకి ఎంత గొప్ప ఊహాశక్తి ఉంది? అనుకుని అబ్బురపడిపోతూ ఉంటారు పాఠకులు.

తానా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ప్రచురణల కమిటీ నిర్వాహకుడు జంపాల చౌదరిని కూడా అలాంటి ఆసక్తే ఈ కథ నేపథ్యం సంకలనం వెలువరించడానికి పురిగొల్పింది. అందుకు ఆర్.ఎమ్. ఉమా మహేశ్వరరావు, వాసిరెడ్డి నవీన్ వంటివారు భుజం కాశారు. ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో (1997 ఆగస్టు నుండి 1998 జూన్ మధ్య) వెలువడిన 34 కథా నేపథ్యాలలో అత్యుత్తమమైన వాటినీ, కాలపరీక్షకు నిలబడిన 25 మంది లబ్ధ ప్రతిష్ఠులైన రచయితల కథల్ని తానా ఎంపికచేసి మొదటి భాగం సంకలనంగా విడుదల చేసింది. తానా పడే ఈ శ్రమ అంతా ముందు తరం వారికి, మరింతమంది పాఠకులకు ఈ కథల్ని అందించడం కోసమే. కథను బతికించడం, తెలుగును, తెలుగు సంస్కృతిని పరభాషా దాడి నుండి కాపాడటం వారి ఆశయం. మరో మాటలో చెప్పాలంటే ఈ సంకలనంలోని ముగ్గురు రచయిత్రులు- అబ్బూరి ఛాయాదేవి, పి. సత్యవతి, బీనాదేవి సహా 25 మంది రచయితలు తమ కథలు ఎలా పుట్టాయో, వాటిని వారు ఎలా తీర్చిదిద్దారో, ఆ కథల పుట్టుక కమామీషు ఏమిటో ఎంతో ఆసక్తికరంగా, హృద్యంగా వివరించారు.

బీనాదేవి అంటే తెలియనివారు లేరు. భార్యాభర్తా ఇద్దరూ కలిసి కథలు రాసేవారు. వారిలో భర్త మరణించారు. మరొకరు సజీవులే. కానీ ఆయన సంతాపసభలో ఆ స్పృహ ఎవరికీ లేదు. ఆ కలం పూర్తిగా మరణించిందనీ, ఆ కథలిక రావనీ సంతాపం తెలిపారు. భార్యను కూడా ఎవరూ ఆ సభకు ఆహ్వానించలేదు. దీని ఆధారంగా రాసిన కథే అబ్బూరి ఛాయాదేవి సతి. పులికంటి కృష్ణారెడ్డి ఓ స్టేషన్ మాస్టర్. ఆ రోజుల్లో వారే టిక్కెట్లు కూడా ఇస్తూ ఉండేవారు. వెయిటింగ్ రూమ్‌లో కూర్చున్న ఓ వయసు మళ్లిన వ్యక్తి, అతడి చేతిలో ఉన్న బిడ్డ ఆయన్ను ఆకర్షించారు. ఆ బిడ్డ అతడి మనవడు. కూతురు చచ్చిపోయింది. ఈ బిడ్డని ఏదో ఒక దొంగతనం కేసులో ఇరికించి పిల్లల జైలుకు పంపిస్తే అక్కడే బిడ్డను చదివిస్తారు, వాడిని రోడ్డు మీద అనాథగా వదిలేయడం కంటే వాడి బతుక్కి, అలా జైల్లో ఓ భద్రత ఏర్పడుతుందని ఆ వృద్ధుడు ఆలోచించాడు. ఆ వృద్ధుడి ఆలోచనలు కృష్ణారెడ్డిని కదిలించాయి. ఆయనలోని రచయిత మేల్కొన్నాడు. అలా ఆయన తన మొదటి కథ గూడు కోసం గువ్వలు రాశారు. ఇలా కథ నేపథ్యంలో ప్రతి రచయిత రాసిన కథకూ వెనక ఉన్న ప్రేరణను మనం చదువుకోవచ్చు. ఈ పుస్తకం స్ఫూర్తితో ఆణిముత్యాల్లాంటి యువ రచయితలు తెలుగు రాష్ట్రంలో పుట్టుకు రావచ్చు.

మొత్తానికి పాతిక కథానేపథ్యాలు చదివితే... కథ రాయడానికి, రూపుదిద్దుకోడానికి, పాఠకుడి ముందు ఆవిష్కృతం కావడానికి కూడా ఎటువంటి రూల్స్, రెగ్యులేషన్స్ లేవని స్పష్టంగా అర్థమవుతుంది. రచయిత ప్రాపంచిక దృక్పథం, ఆయా సంఘటనలు కలిగించిన అవగాహన, అప్పటి రచయిత మానసిక స్థితిగతులను బట్టి కథ రూపొందుతుంది. వాస్తవంగా జరిగిన ఘటనలను, కథ కోసం రచయితలు చేసిన కల్పనలను కొందరు చక్కగా వివరించారు.

ఇవి ఔత్సాహిక, వర్ధమాన రచయితల ఆలోచనా పరిధిని విస్తరిస్తాయి. కథా నేపథ్యంలో తొలి సంపుటిలో ఎక్కువ మంది రచయితలు తమ మామూలు కథలనే నేపథ్యానికి ఎంపిక చేసుకున్నారు. ఆయా రచయితల ప్రాతినిధ్య కథలు-రచయితల పేరు చెప్పగానే అశేష పాఠకలోకానికి ఠక్కున స్ఫురించే కథలు ఎంపిక చేసుకుని ఉంటే బావుండేది. అంతేగాక శైలీ, శిల్ప విన్యాసాలలో ప్రత్యేకత కలిగిన కథల నేపథ్యాలను చెప్పి ఉంటే యువ రచయితలకు చాలా ఉపయోగకరంగా ఉండేవి. రాబోయే సంపుటిలో సంపాదకులు ఇటువంటి సమస్యలను అధిగమించి కథ నేపథ్యాన్ని మరింత ఉపయుక్తంగా తీర్చిదిద్దుతారని ఆశిద్దాం.

నవ్య వీక్లీ సౌజన్యంతో




**కథ నేపథ్యం**

**25 మంది కథకుల ఉత్తమ కథలు, వాటి నేపథ్యాలు**

**తానా ప్రచురణలు**

సంపాదకులు

ఆర్.ఎమ్. ఉమామహేశ్వరరావు

జంపాల చౌదరి

వాసిరెడ్డి నవీన్

పేజీలు : 390

వెల (పోస్టేజీతో కలిపి): $: 25

***for copies:***
***Please send a check written in the name of TANA to***
***V. Chowdary Jampala***
***20374 Buckthorn Ct, Mundelein, IL 60060***



# వేసవి జ్ఞాపకం

డా॥ వైదేహి శశిధర్

అక్కడైనా ఇక్కడైనా వేసవి మధ్యాహ్నాలు
ముళ్ళపొదలై గుచ్చుకునేవే!
ప్రవాసంలో మాత్రం, చిన్నప్పటి జ్ఞాపకాలలో
వేసవి మొగలిపొదల్లా గుబాళిస్తుంది

వట్టివేళ్ళ పరదాల మీంచి వీచే ఫాన్‌గాలి
చెదిరిన ముంగురులతో నాట్యమాడుతుంది
అమ్మమ్మ తడి నూలుచీర ఎన్నిసార్లు చుట్టినా
సింహతలాటపు ఎర్రని కూజానోరు
తడారిపోతూనే వుంటుంది

పెరట్లో ఎర్రగన్నేరు చెట్టుకింద సిమెంట్ గాబులో నీళ్ళు
మంట వేయకుండానే సలసలా కాగిపోతాయి
కళ్ళు చిట్లించి కిటికీలోంచి బైటకు చూస్తే
గులకరాళ్ళ రోడ్డు మీద ఎండ వేగిన పేలాలై పెట్రేగుతుంది

గాలి గోపురం మీదో చర్చి గూళ్ళలోనో తలదాచుకున్న పిట్టల్లా
మధ్యాహ్నంయ్యేసరికి ఊరిజనమంతా
చెట్లనీడల్లోనో, దుకాణాల కప్పుల కిందో
ఇంటి లోపలిగదుల్లోనో
భయపడిన పిల్లల్లా  గుమిగూడతారు
ఖాళీ చేసిన కొబ్బరినీళ్ళు, తాటిముంజెలు, మామిడిరసం
నిమ్మసోడా, లస్సీలతో వంటిల్లంతా
చెదురుమదురుగా పడివున్న ఆయుధాలతో అలసిన
యుద్ధరంగంలా వుంటుంది

ఇంత ప్రచండరౌద్రాన్ని వేడి వడగాడ్పుగా నలుదిక్కులా
విసిరేసిన సూర్యుడు సాయంకాలమయ్యేసరికి
శాంతించిన ప్రేమికునిలా
సంధ్య ఒళ్ళో మెల్లగా తలదాచుకుంటాడు
పెరట్లో విచ్చుకుంటున్న మల్లె మొగ్గలు, విరజాజులు
సుడిపడిపోయిన వడగాలికి అత్తరు సుగంధాలని
చల్లగా రాస్తాయి

నీటిచుక్క తాకీ తాకగానే ఆరాటపడుతూ
చెమ్మ కూడా కనబడనివ్వక
వడలిన ఆకుల్ని, వాలిన రెమ్మల్నీ
మళ్ళీ కళకళలాడుతూ నిలబెట్టి
గుండెల్నిండా ఆర్ద్రతని నింపుకుంటుంది
ఉదయం నుంచీ ఎండిన నేల


రోజంతా ఉక్కిరిబిక్కిరైన ఆకాశం ఇక తీరిగ్గా తల దువ్వుకుని
చుక్కల చెమ్కీల కుట్టుపూల చీరను
అందంగా కట్టుకుంటుంది
ఊరంతా ఉపశమనంతో ఊపిరి పీల్చుకుని
చల్లని పైరగాలిలో నిద్రలోకి జారుకుంటుంది

డాక్టర్ వైదేహి శశిధర్ నరసరావుపేటలో పుట్టి, గుంటూరు జిల్లా నగరంలో పెరిగారు. వైజాగ్‌లో మెడిసిన్ చదివి, అమెరికాలో ఫామిలీ మెడిసిన్ ప్రాక్టీసులో ఉన్నారు. నిద్రిత నగరం కవితాసంపుటి ఇస్మాయిల్ అవార్డును పొందింది. ఎ సాంగ్ ఆఫ్ డ్రీమ్స్ అన్న ఆంగ్ల కవితను ఇంటర్నేషనల్ లైబ్రరీ ఆఫ్ పోయెట్స్‌వారు ప్రచురించారు. భర్త శశిధర్, కుమార్తెలు యామిని, జాహ్నవిలతో ఫ్రీహోల్డ్, న్యూజెర్సీలో నివాసం.

డా॥ రాయదుర్గం విజయలక్ష్మి

# అమెరికాలో అతి పెద్ద బుద్ధ విగ్రహం

నీవు పుష్పగంధో, ఏటివాతమేతి, న చందనం, గతరం మల్లికావా!
ఏతిచ్చ గంధో పతివాతమేతి, సబ్బాది సా సప్పురి పో పవాలి--
(ధమ్మపథం-5-11)



"పువ్వుల, సుగంధ ద్రవ్యాల సువాసనలు గాలికి ఎదురీది ప్రసరింపలేవు. కాని సత్పురుషుల కీర్తి సువాసనలు మాత్రం గాలికి ఎదురీది కూడా ప్రవహిస్తూ అన్ని దిశలకు వ్యాపించగలవు," అన్న అర్థమున్న పై గాథ గుర్తుకు వస్తుంది, అమెరికాలోని అతి పెద్ద బుద్ధ విగ్రహాన్ని చూడగానే. భారతదేశంలో పుట్టిన బౌద్ధం, క్రీ.పూ. ఆరో శతాబ్దం నాటి బౌద్ధం, ఈ ఆధునిక యుగంలో దేశకాలాలకతీతంగా ప్రాక్పశ్చిమ దేశాలలో వ్యాపించిన తీరు, ఈనాటికీ ఆయా దేశాల్లో మన్ననలందుకుంటూ ఉండటం, చూసినపుడు కలిగే ఆనందోద్వేగాలు వర్ణనాతీతం.

అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో ప్రిన్స్‌టన్ నగరంలో నెలకొని ఉన్న న్యూజెర్సీ బుద్ధిస్ట్ విహార అండ్ మెడిటేషన్ సెంటర్‌లోని సమాధి (ధ్యాన) బుద్ధ విగ్రహం, అమెరికాలోనే కాదు, పశ్చిమార్థ గోళంలోనే అతి పెద్ద విగ్రహం అని తెలిసినపుడు, ఆనందం కలిగింది. ఆ విగ్రహానికి ఎడమవైపు కొంచెం ముందుకు తొలి అమెరికన్ బౌద్ధుడు కల్నల్ హెన్రీ స్టీల్ ఓల్‌కాట్ నిలువెత్తు విగ్రహం, కుడివైపు కొంచెం ముందుకు మైత్రేయ బుద్ధ విగ్రహం, ఆ విగ్రహం పక్కన 1940లో చైనా దేశస్తులు అమెరికాలో నాటిన 40 ఎర్రచందనం వృక్షాలలో ఒక వృక్షం, కొంతదూరంలో సజీవత్వానికి ప్రతీకగా ప్రవహిస్తున్న మేండరింగ్ స్ట్రీమ్ అన్న పేరున్న ఒక చిన్న ప్రవాహం... ప్రకృతి సచేతనత్వమంతా ఒక్కటై ఎన్నో ప్రాకృతిక రహస్యాలనావిష్కరిస్తుండగా, మనసులకు ఎంతో ప్రశాంతతనిచ్చే అద్భుతమైన వాతావరణం- మనం ఏ దేశంలో ఉన్నాం అన్న విషయాన్ని కొన్ని నిముషాల పాటు మరిచిపోయేలా చేస్తుంది.



శ్రీలంక థేరవాద బౌద్ధ సంప్రదాయాన్ననుసరించి ఈ బౌద్ధ విహారం, తొలుతగా న్యూజెర్సీలోని మెటాచిన్ ప్రాంతంలో 2002లో స్థాపించబడింది. అప్పుడూ, ఇప్పుడూ కూడ ఆరామాన్ని నిర్వహిస్తున్న ప్రధాన భిక్షువు హంగపోల సిరిరతన నాయక థేరో గారు. ప్రిన్స్టన్ నగరంలో పది ఎకరాల ఈ సుందరమైన స్థలాన్ని కొనుగోలు చేయించి, దాతల, బౌద్ధాభిమానుల సహాయం తో, తన చిరకాల కలల పంట అయిన ఈ సమాధి బుద్ధ విగ్రహాన్ని నిర్మింపజేశారు. ప్రస్తుతానికి ఇక్కడ, నిర్మింపబడిన రెండం తస్థుల ఇల్లు, బౌద్ధ భిక్షువుల నివాసం. బౌద్ధ గ్రంథాలయ నిర్వహణ, బౌద్ధ పాఠశాల నిర్వహణ మొదలైన అంశాలకు తాత్కాలికంగా సరిపోతున్నది.

26 సెప్టెంబరు 2009న శ్రీలంక నుంచి రప్పించిన బౌద్ధ భిక్షువు, శిల్పి అయిన వింబుల విలియే మేధానంద థేరోగారి ద్వారా నిర్మితమైన ఈ సమాధి బుద్ధ విగ్రహాన్ని న్యూజెర్సీ రాష్ట్ర గవర్నర్ ఆవిష్కరించారు. న్యూయార్క్ రాష్ట్రానికి వంద మైళ్ల దూరంలో ఉన్న ఈ బౌద్ధ విహారం, భదంత వినీత అన్న నేపాలీ దేశానికి చెందిన బౌద్ధ భిక్షువు, రెండవ భిక్షువుగా కొనసాగు తుండగా, ఆదిమ బౌద్ధమైన, థేరవాద సంప్రదాయాన్ని నిర్వహిస్తూ, అమెరికాలో ఉన్న శ్రీలంక, భారత్, జపాను, చైనా, బర్మా, కొరియా, టిబెట్, థాయిలాండ్‌లతో పాటు అమెరికాకు చెందిన బౌద్ధాభి మానులందరినీ ఆకర్షిస్తూ, వారికి శాంతి సందేశాన్ని అందిస్తోంది.

బౌద్ధ పాళీ సాహిత్యంలో చెప్పిన 32 మహా పురుష లక్షణా లతో నిర్మింపబడిన ఈ సమాధి (ధ్యాన) బుద్ధ విగ్రహం, అర్థ నిమీలిత నేత్రాలు వర్షించే కరుణ రసవాహినిలో తడిసిన, మన మనస్సులు కూడా అతీత సౌందర్యానికి ఆలవాలమైన మహా కరుణను అనుభూతం చేసుకోగలుగుతాయి. గాంధార శిల్పకళ ననుసరించి నిర్మించిన శిరోమండపం, అతులితమైన బుద్ధుని మేధా సంపత్తిని సూచిస్తుండగా, పెదవులు దాటని ప్రశాంత సమ్మోహనమైన చిరునవ్వు వెన్నెలలు, మనకెన్నో శాంతి సందేశాల నందిస్తూ ఉంటాయి. మచ్చలేని తెల్లని వర్ణంలో, పగలే వెన్నెలలు పండించే జ్ఞానోదయ మూర్తి బుద్ధుని ఉన్నతమైన విగ్రహం, బుద్ధు డందుకున్న మానవత్వ శిఖరాల నావిష్కరిస్తూ, నిరంతరం ఆ వాతావరణంలో సహానుభూతి, మహాకరుణలను, మెత్త (మైత్రీ) భావనతో మిళితం చేసి, నినదిస్తూనే ఉంటుంది. 30 అడుగుల ఎత్తు ఉన్న ఈ పద్మాసీన బుద్ధ విగ్రహాన్ని చూస్తుంటే, అమెరికాలో బౌద్ధం ఎప్పుడు ప్రవేశించిందనే కుతూహలం తలెత్తుతుంది.

కాలిఫోర్నియా బంగారు గనుల్లో కూలీలుగా పనిచేయ డానికి 1820లో తొలిసారిగా అమెరికాలో కాలు మోపిన తూర్పు ఆసియా ప్రజలతో బాటే, బౌద్ధం కూడా ఈ దేశంలో ప్రవేశిం చింది. కాని అమెరికాలోని బౌద్ధం, అధికారికంగా నమోదైంది మాత్రం 1949లోనే. కాలిఫోర్నియాలో 1850లో నిర్మించిన బౌద్ధా రామం, అమెరికాలో తొలి బౌద్ధారామంగా గుర్తింపు పొందింది. మరో రెండు సంవత్సరాల వ్యవధిలో 400 బౌద్ధారామాల్ని బుద్ధ విగ్రహాలతో పాటు నెలకొల్పిన సత్యం, అమెరికాలో త్వరితగతిన వ్యాపించిన బౌద్ధానికి ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. దీన్నంతా ఆ దేశానికి వలస వెళ్లిన ప్రజలు తెచ్చిన బౌద్ధ ధర్మవ్యాప్తిగా భావిస్తే మరోవైపు అమెరికాలో వికసితమౌతున్న బౌద్ధధర్మ పరిచయం, వ్యాప్తి కూడా గణింపదగిన స్థాయిలోనే ఉండటం గమనార్హం.

1844లోనే 'ది డయల్' అన్న పత్రికలో బౌద్ధంలోని పద్మసుత్త (లోటస్ సూత్రం) కొంత అనువాదం ప్రచురితమై అమెరికాలో వెలువడిన బౌద్ధ సంబంధ తొలి ప్రచురణగా స్థానాన్ని పొందింది. ఫ్రెంచ్‌భాష నుంచి ఎలిజబెత్ పామెర్ చేసిన ఈ అనువాదాన్ని 'ది డయల్' పత్రిక సంపాదకుడు హెన్రీ డేవిడ్ థోరం ప్రచురించారు. మరోవైపు అమెరికా న్యూజెర్సీ రాష్ట్రంలోని ఆరెంజ్ కౌంటీలో జన్మించిన కల్నల్ హెన్రీ స్టీల్ ఓల్‌కాట్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన తొలి అమెరికనుగా గుర్తింపు పొందారు. అమెరికా సివిలు యుద్ధంలో యూనియను ఆఫీసరుగా, ఒక గొప్ప న్యాయవాదిగా గుర్తింపు పొంది, శ్రీలంక బౌద్ధ సంస్కృతీ పరిరక్షణకు, వారి స్వాతంత్ర్యోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచారు ఓల్‌కాట్. అలాంటి వ్యక్తి బౌద్ధ ధర్మాభిమానులకు బ్లావట్స్కీ, విలియం క్వీన్ జడ్జ్‌లతో కలిసి, 'థియోసాఫికల్ సొసైటీ' స్థాపనలో పాలుపంచుకున్నారు. ప్రధాన శిష్యుడు అనగారిక ధమ్మపాల ఆధునిక యుగ బౌద్ధ పునరుజ్జీవకునిగా గుర్తింపు పొందారు.

1874లోనే అమెరికాలోని కొలరాడో రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల కోర్సుగా బౌద్ధాన్ని ప్రవేశపెట్టడంతో మొట్టమొదటి బౌద్ధ కళాశాల స్థాపితమైంది. ప్రస్తుతం అదే మరోపా విశ్వవిద్యాలయంగా ప్రసిద్ధి చెందింది. ఇలా మొదలయిన బౌద్ధం అమెరికాలోని అనేక విశ్వవిద్యాలయాల్లో ఒక పాఠ్యాంశంగా పి.జి. స్థాయి లోనూ, పిహెచ్.డి. స్థాయిలోనూ కొనసాగుతుండటం విశేషం. ఈ అన్నిటితోపాటు 1879లోనే సర్ ఎడ్విన్ ఆర్నాల్డ్ రచించిన 'లైట్ ఆఫ్ ఏషియా' వెంట వెంటనే పునర్ముద్రణలు పొంది, అయిదు లక్షల ప్రతులు అమ్ముడయింది. అమెరికాలో బౌద్ధ ప్రాభవానికొక ప్రత్యేకమైన గుర్తింపును ఇచ్చింది.

అమెరికాలోని ప్రతి రాష్ట్రంలో కనీస పక్షం 25/30 బౌద్ధ విహారాలున్నాయి. జపాను, చైనా నుంచి వ్యాపించిన జెన్ బౌద్ధం, శ్రీలంక థేరవాద బౌద్ధాలతో పాటు, టిబెట్, మంగోలియా, థాయిలాండ్, కొరియా, బర్మా బౌద్ధశాఖలు కూడా బహుళ వ్యాప్తిని పొందాయి. ఎన్ని శాఖలుగా వ్యాపించినా, ప్రాథమిక బౌద్ధ ధర్మాన్ని, బుద్ధుని, బుద్ధుడు ఉపదేశించిన ధ్యానాన్ని మాత్రం ప్రధానంగా నిలుపుకుని ఈ శాఖలు పనిచేస్తుండటం విశేషం.



న్యూజెర్సీ బౌద్ధ విహారం, థేరవాద సంప్రదాయానికి చెందిందన్న నేపథ్యంతో, అమెరికాలో థేరవాద బౌద్ధవ్యాప్తిని కొంచెం పరిశీలిద్దాం. **1893**లో చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో పాల్గొన్న ధమ్మ పాలుని ద్వారా, ఆధునిక యుగంలో పునరుజ్జీవనం పొందిన బౌద్ధం, **1966**లోనే ధమ్మపాల, బర్మా బౌద్ధ భిక్షువుల ద్వారా పటిష్టమైన థేరవాద బౌద్ధం తొలిసారిగా వాషింగ్టన్ డి.సి.లో ఆరామరూపంగా నిర్మాణరూపం పొందింది. అదే ఏడాది న్యూయార్క్‌లో తొలి థేరవాద ధ్యానకేంద్రం స్థాపించారు. **1970**లో కాలిఫోర్నియాలో విపశ్యన ధ్యానకేంద్రం ప్రారంభమై అమెరికన్ల అభిమానాన్ని పొందింది.

వాషింగ్టన్ డి.సి.లో థేరవాద బౌద్ధ విహారాన్ని నిర్వహిస్తుండిన ప్రధాన భిక్షువు ధంతే హెనెపోల గుణరతనె, **1903**లో పశ్చిమ వర్జీనియా రాష్ట్రంలో **13** ఎకరాలు కొనుగోలు చేయించి, ధ్యానం ప్రధానంగా కల భావనాసంస్థను స్థాపించారు. విపశ్యన వలె భావనాధ్యానం కూడా మెత్త (మైత్రీ) ప్రధానంగా సాగే ధ్యాన పద్ధతి. న్యూజెర్సీ బౌద్ధ విహారంలో సతిపతన, విపస్సనలతో పాటు, భావనాధ్యానం కూడా నేర్పుతారు. ప్రశాంతతను పొందడానికి దోహదపడే ధ్యానంగా ఇది ఆదరణ పొందింది.

తమ బౌద్ధ ధర్మ సంస్కృతిని, తమ భాషను తమ తరువాతి తరాల వారికి అందించాలన్న ధ్యేయంతో, చిన్నపిల్లలకు ఆదివారపు పాఠశాలలను నిర్వహించే, ఈ విహారంలో ప్రతిరోజూ సాయంత్రం బుద్ధ వందనం, ధ్యాన తరగతులు, ప్రతి శుక్రవారం ప్రత్యేక ధ్యాన తరగతులు, ప్రతి శనివారం ధమ్మ చక్క ఏవత్తన సుత్త వదనం (బుద్ధుని తొలి ఉపదేశమైన చతురార్య సత్యాలు మొదలయినవి), ప్రతి పౌర్ణమితో బాటు మూడు నెలలకొకసారి ప్రసిద్ధులైన బౌద్ధ భిక్షువుల చేత ధర్మోపదేశాలను ఏర్పాటుచేయడం వంటి ధర్మ సంబంధ కార్యకలాపాలను క్రమం తప్పక నిర్వహిస్తారు. అంతేగాక ఈ బౌద్ధ విహారంలో ప్రతి ఏడాది ఫిబ్రవరి **17**న హెన్రీ ఓల్ట్ ఓల్కాట్ నిర్యాణం పొందిన రోజును కూడా స్మరించుకోవడం వంటి శ్రీలంక థేరవాద విహారాల్లో జరిగే కార్యకలాపాలన్నిటినీ నిర్వహిస్తుండడం గమనార్హం.

బౌద్ధ సంప్రదాయంలో బుద్ధుడు జ్ఞానోదయం పొందిన అశ్వత్థ (రావి) వృక్షానికి ఒక ప్రత్యేకత ఉంది. దేవానాం ప్రియ అశోక చక్రవర్తి శ్రీలంకకు (సింహళానికి) తన పిల్లలతో, ఈ రావిచెట్టు శాఖను కూడా పంపాడు. ఈ బోధివృక్షపు శాఖను శ్రీలంక నుంచి తెచ్చి, అమెరికా ప్రతికూల వాతావరణంలో సైతం ఈ కొమ్మను పెంచుతుండటం విశేషం.

న్యూజెర్సీ బౌద్ధ విహారంలో ఇంకా అతిపెద్ద ధ్యానకేంద్రం నిర్మాణం జరగవలసి ఉంది. రెండంతస్థుల నిర్మాణంగా రూపుదిద్దుకోనున్న ఆ ధ్యానకేంద్రం పూర్తయ్యే వరకు ఆరుబయట ప్రస్తుతం జరుగుతున్న ధ్యాన తరగతులు అలా కొనసాగవలసిందే. శిశిర ఋతువులో ఆకులను రాల్చివేసిన వృక్షాలు, వసంతానికి చివురులను తొడిగి జీవన సౌరభాన్ని విశదీకరిస్తుండగా, బౌద్ధం ఒక జీవన విధానంగా ప్రతిఫలిస్తున్నది. న్యూజెర్సీ బౌద్ధ విహారం, ధ్యానకేంద్రం కూడా నయాగరా, గ్రాండ్ కేన్యన్‌ల వలె అమెరికాలో తప్పక చూడవలసిన ప్రదేశం అనడంలో ఎటువంటి సందేహం లేదు.

తెలుగు వెలుగు సౌజన్యంతో